మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY


సంపుటి 10 | సంచిక 27 | కర్నూలు | బుధవారం 19 ఫిబ్రవరి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

## ప్రధాని మోడీ, ఖతార్ అమీర్ ద్వైపాక్షిక చర్చలు



న్యూఢిల్లీ :(శ్రీచక్ర) ప్రధాని నరేంద్ర మోడీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్‌థని మంగళవారం ఢిల్లీలో విస్తృత శ్రేణిలో చర్చలు జరిపారు. ఉభయ దేశాల మధ్య 'ప్రగాఢ, సాంప్రదాయక అనుబంధాన్ని' మరింత పటిష్ఠం చేస్తూ వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, ఇంధన శక్తి, ప్రజల మధ్య సంబంధాలపై దృష్టితో 'వ్యూహాత్మక భాగస్వామ్య o'గా భారత్ ఖతార్ సంబంధాలను మార్చడానికి ఉభయ నేతలు నిర్ణయించారు. వారు పరస్పర ప్రయోజనకర 'ప్రాంతీయం, ప్రపంచ సమస్యల'పై కూడా అభిప్రాయాలు తెలుసుకున్నారని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ) వెల్లడించింది. ప్రధాని మోడీ ఆహ్వానంపై ఖతార్ అమీర్ రెండు రోజుల పర్యటన చోటు చేసుకున్నది. ఇది ఆయనకు రెండవ భారత పర్యటన. ఆయన లోగడ 2015లో భారత్‌ను సందర్శించారు. ఆయన పర్యటన 'వృద్ధి చెందుతున్న మన బహుళ దశ భాగస్వామ్యానికి మరింత ఊపు' ఇస్తుందని ఎంఇఎ సోమవారం ఆయన పర్యటన ప్రారంభం కాక ముందు తెలియజేసింది. మంగళవారం ఉదయం ఖతార్ అమీర్‌కు రాష్ట్రపతి భవన్‌లో సాంప్రదాయక గౌరవ వందనం సమర్పించారు. ఖతార్ అమీర్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వాగతం పలికారు. ప్రధాని మోడీ కూడా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆ తరువాత మోడీ, అమీర్ హైదరాబాద్ హౌస్‌లో పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుపై భారత్, ఖతార్ మంగళవారం ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ప్రధాని మోడీ, ఖతార్ అమీర్ సమక్షంలో ఖతార్ ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రెహ్మాన్ బిన్ జస్సిమ్ అల్ థని, విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పత్రాలు మార్చుకున్నారు. 'భారత్, ఖతార్ ప్రగాఢ, సాంప్రదాయక అనుబంధాన్ని మరింత పటిష్ఠం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్‌థని మంగళవారం హైదరాబాద్ హౌస్‌లో విస్తృత శ్రేణిలో చర్చలు జరిపారు. వాణిజ్యం, ఇంధన శక్తి, పెట్టుబడులు, సృజన, టెక్నాలజీ, ఆహార భద్రత, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలపై దృష్టితో భారత్ ఖతార్ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచేందుకు నిర్ణయించారు.

## కేబినెట్ భేటీ వాయిదా..!




అమరావతి, ఫిబ్రవరి 18(శ్రీచక్ర) : చంద్రబాబు సారథ్యంలో సమావేశం కానున్న కేబినెట్ భేటీ వాయిదా పడే అవకాశముందని తెలుస్తోంది. గురువారం అంటే.. పిబ్రవరి 20వ తేదీ ఉదయం 11.00 గంటలకు అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. అయితే అదే రోజు.. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, పలువురు కేంద్రమంత్రులతోపాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. ఆ క్రమంలో ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు సైతం హాజరయ్యే అవకాశముందని సమాచారం. ఈ నేపథ్యంలో కేబినెట్ సమావేశం వాయిదా పడే అవకాశముందని ఓ చర్చ నడుస్తోంది. అయితే ఈ అంశంపై ఇంకా అధికారిక ప్రకటన ప్రభుత్వం నుంచి వెలువడ లేదు. 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5 వ తేదీన ఒకే విడతలో జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో దేశ రాజధాని ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టారు. దీంతో ఆ పార్టీకి 48 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొంది. ఇక ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కేవలం 22 స్థానాలకు పరిమితమైంది. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం వరుసగా మూడోసారి సైతం ఖాతా తెరువలేదు. వరుసగా రెండు సార్లు అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ పాలనకు ఈ ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టనుండడం ద్వారా చరమ గీతం పాడినట్లు అయింది. మరోవైపు.. బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా పర్వేష్ వర్మను ఎంపిక చేయనున్నారనే ఓ ప్రచారం సైతం వాడి వేడిగా సాగుతోంది. ఎందుకంటే. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్‌పై బీజేపీ అభ్యర్థిగా ఆయన గెలుపొందారు. అదీకాక..ఢిల్లీ మాజీ సీఎం సాహెచ్ సింగ్ వర్మ కుమారుడు కూడా కావడం.. ఆయనకు కలిసి వచ్చే అంశమని ఓ ప్రచారం సాగుతోంది. దాదాపు మూడు దశాబ్దాల అనంతరం ఢిల్లీలో బీజేపీ పాలన పగ్గాలు అందుకోవడంతో.. ఆ పార్టీ శ్రేణుల్లో ఊపు ఉత్సాహం కొత్త పుంతలు తొక్కుతోంది. అలాంటి వేళ పార్టీలోని అతిరథుల సమక్షంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగాలని పార్టీ అగ్రనేతలు భావించారు. అందులోభాగంగా ప్రధాని మోదీ విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని బీజేపీలోని అగ్రనాయకత్వం నిర్ణయించింది. దీంతో ఫిబ్రవరి 20వ తేదీన సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.

## జగన్‌కు చురకలంటించిన లోకేష్



అమరావతి, ఫిబ్రవరి 18(శ్రీచక్ర) : వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్‌పై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. తన ఎక్స్ ఖాతా వేదికగా వ్యంగ్య బాణాలు సంధించారు. నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం మీకేమైనా ఉందా జగన్ రెడ్డి గారు? అంటూ ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. పచ్చి అబద్దాలను కాన్ఫిడెంట్‌గా చెప్పడంలో మీరు పీహెచ్‌డీ చేసినట్లు ఉన్నారంటూ వైఎస్ జగన్‌కు చురకలంటించారు. మీరు ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారు అనే భ్రమలోంచి ఇకనైనా బయటకు రండంటూ ఆయనకు సూచించారు. 100 మందికిపైగా వైసీపీ రౌడీలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేయడాన్ని కోట్లాది ప్రజలు కళ్లారా చూశారని గుర్తు చేశారు. కక్ష సాధింపు, కుట్రలు, కుతంత్రాలు మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు అంటూ ఆయనకు గుర్తు చేశారు. అధికారం ఉన్నప్పుడు యథేచ్ఛగా చట్టాలను తుంగలో తొక్కి. ఇప్పుడు ప్రజాస్వామ్యం, పద్ధతులు అంటూ మీరు లెక్చర్ ఇవ్వడం వింతగా ఉందంటూ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇక హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం అమరావతిలో స్పందిస్తూ.. బూతులేంటో తెలియాలంటే ఆర్కే రోజా, కొడాలి నాని, వల్లభనేని వంశీ, ద్వారంపూడి చంద్రశేఖర్, పేర్ని నాని, గోరంట్ల మాధవ్‌ల వీడియోలు ప్లే చేసి చూసుకోవాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు సూచించారు. నేరస్తుడైన పులివెందుల ఎమ్మెల్యే మరో నేరస్తుడిని సబ్ జైల్‌లో కలిసి కట్టుకథలు బాగా అల్లాడంటూ వ్యంగ్యంగా అన్నారు. అబద్ధాల కథలు అల్లటంలో తనకు తానే సాటి అని మరో సారి జగన్ రుజువు చేసుకున్నాడని ఆమె పేర్కొన్నారు. దళితులంటే వైసీపీ నేతలకు ఎందుకంత చులకన? అంటూ మంత్రి వంగలపూడి అనిత సందేహం వ్యక్తం చేశారు. ఎస్సీ అయితే తనకు లొంగాల్సిందే అనే అహంకార ధోరణా? అని ఆమె ప్రశ్నించారు. నాలుగు కాగితాలు, మరో నాలుగు మైకులు ముందుంటే ఎలాంటి కథలైనా జగన్ అల్లేస్తాడన్నారు. పోలీసులను తొత్తులుగా వాడుకుని నిరాధారమైన కేసులు పెట్టి నాడు జగన్ ఎందరో నిరపరాధుల్ని జైల్లో పెట్టించాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ రోజు అరెస్ట్‌పై తమ వద్ద ఆధారాలు ఉన్నాయని.. అలాగే ఫిర్యాదుదారుడు సైతం ఉన్నాడని వివరించారు. మేం కక్షసాధింపులకు పాల్పడాలనుకుంటే..., ఈ ఎనిమిది నెలల్లో ఎవ్వరూ బయట తిరిగే వారు కూడా కాదన్నారు. కక్ష సాధింపులు వద్దు... రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని తమ కార్యకర్తల్ని బుజ్జగించుకుంటున్నామని తెలిపారు. బట్టలూడదీసి వైఎస్ జగన్ కొడతామంటున్నారని.. మరి గతేడాది జరిగిన ఎన్నికల్లో ప్రజలు అదే పని.. చేసి చూపింది సరిపోలేదా? అని అంటూ ఎద్దేవా చేశారు. అసెంబ్లీ గేటు సైతం దాట లేని పరిస్థితిలో వైఎస్ జగన్ ఉన్నాడన్నారు. గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో సత్యవర్ధన్‌ను ఏ విధంగా బెదిరించి.. భయపెట్టి.. కిడ్నాప్ చేశాడో బాధితుడి కుటుంబసభ్యులే వివరించారన్నారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడిలో వల్లభనేని వంశీ పాత్ర ఉందని ఆనాడే తేలిందన్నారు. ఆ క్రమంలోనే బెయిల్ కోసం అతడు కోర్టుకెళ్లాడని.. ఈ విషయం సైతం వైఎస్ జగన్‌కు తెలీదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. విజయవాడ సబ్ జైలులో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని మంగళవారం ఉదయం వైసీపీ అధినేత వైఎస్ జగన్ పరామర్శించారు. అనంతరం జైలు బయట వైఎస్ జగన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, హోం మంత్రి అనిత పైవిధంగా స్పందించారు.

## అర్ధరాత్రి నిర్ణయం సరికాదు... సీఈసీ ఎంపికపై రాహుల్



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) భారత ప్రధాన ఎన్నికల కమిషన్‌గా జ్ఞానేశ్ కుమార్ ఎంపికైన కొద్ది గంటలకే ఎంపిక కమిటీలో సభ్యుడైన విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ ఎంపికపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ జరుగుతుండగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం అగౌరవప్రదమైన చర్య అవుతుందన్నారు. సామాజిక మాధ్యమం "ఎక్స్" వేదికగా రాహుల్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు."సీఈసీ ఎంపిక కమిటీ సమావేశంలో మోదీ, అమిత్‌షాకు అభ్యంతరాల నివేదకను అందజేశాను. కార్యనిర్వాహక వర్గం జోక్యం లేని స్వతంత్ర ఎలక్షన్ కమిషన్‌లో ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషన్‌ను ఎంపిక చేసే ప్రక్రియ కీలకం. ఎంపిక కమిటీ నుంచి సీజేఐను తొలగించడం ద్వారా మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించింది. ఇది ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై లక్షలాది మంది ఓటర్ల ఆందోళనకు కారణమవుతోంది" అని రాహుల్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతి నిర్మాతల సిద్ధాంతాలకు కట్టుబడటం, ప్రభుత్వాన్ని జవాబుదారీని చేయాల్సిన బాధ్యత ఒక ప్రతిపక్ష నేతగా తనకు ఉందని రాహుల్ చెప్పారు. కమిటీ కూర్పు, ప్రక్రియను సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ వేసిన పిటిషన్‌పై మరో 48 గంటల్లోనే విచారణ జరగాల్సి ఉండగా రాత్రికి రాత్రి ప్రధాని, హోం మంత్రి నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ సైతం సోమవారంనాడు ఇదే రకమైన డిమాండ్ చేసింది. సీఈసీ ఎంపిక ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ఈనెల 19న తుది తీర్పు రానుందనీ, అంతవరకూ సీఈసీ నియామక ప్రక్రియను వాయిదా వేయాలని ఆ పార్టీ కోరింది. అయితే, యథాప్రకారం భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేష్ కుమార్, ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి పేర్లను త్రిసభ్య కమిటీ ఖరారు చేసింది. ఆ పేర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కమిటీ పంపగా ఆమె వెంటనే ఆమోదించారు.

## కుటుంబంతో కలిసి పుణ్యస్నానం చేసిన పవన్ కళ్యాణ్..



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి ), జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మహా కుంభమేళా లో పుణ్యస్నానం చేశారు. కుటుంబసమేతంగా ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్న పవన్ కళ్యాణ్ అక్కడ త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. ఆయన వెంటనే భార్య, కుమారుడు, టాలీవుడ్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఉన్నారు. మహా కుంభమేళాకు ప్రతిరోజూ కోటి మందికిపైగా భక్తులు తరలివస్తున్నారు. ఇప్పటికే సుమారుగా 56 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేశారు. ఈ కుంభమేళా ముగిసేసరికి దాదాపు 45 కోట్ల మంది పాల్గొంటారని ముందుగా అంచనా వేశారు. కానీ ఇప్పటికే ఆ అంచనా కంటే 10 కోట్ల మంది ఎక్కువగా మహా కుంభమేళాలో పాల్గొన్నారు. మరో వారం రోజులపాటు కుంభమేళా కొనసాగనుంది.

## రెడ్ క్రాస్ ద్వారా కూడా రక్తం అందుబాటులో ఉంచుతాం

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల ఫిబ్రవరి 18(శ్రీచక్ర) –అత్యవసర వైద్య చికిత్సల కోసం నంద్యాల జిల్లా కేంద్రానికి వచ్చే వారి కోసం త్వరలో రెడ్ క్రాస్ ద్వారా కూడా రక్తం అందుబాటులో ఉంచుతామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం కేసీ కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయ సమూహంలో ఏర్పాటు చేయబోయే రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అక్కడి ఇంజనీర్లు, కమిటీ సభ్యులకు సూచనలిచ్చారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనిరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే భవన మరమ్మత్తు ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయో స్వయంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ట్రెజరర్ నాగేశ్వరరావు, వైస్ చైర్మన్



మారుతి కుమార్, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, మైనర్ ఇరిగేషన్ ఈఈ రఘురాం రెడ్డి, మున్సిపాలిటీ ఏఈ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆర్టిఫిషియల్ సన్ సాధ్యమేనా

టెక్నాలజీ పరంగా భారత్ అగ్రదేశాలకు పోటీగా నిలబడింది. అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఇప్పుడు ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే, అంతర్జాతీ య సహకార కార్యక్రమాల్లో భారత్ భాగస్వామ్యం కోసం అగ్రదేశాలన్నీ ఎదురుచూస్తున్నాయి. అందుకే, అమెరికాలో కొత్త ప్రెసిడెంట్ వచ్చీరాగానే భారత్ ప్రధాని నరేంద్ర మోడీకి ఆహ్వానం పలికారు.అమెరికా కొత్తఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇన్విటేషన్‌తో.. అమెరికా వయా ఫ్రాన్స్ ప్రయాణాన్ని షెడ్యూల్ చేసుకున్న భారత్ ప్రధాని? ఫ్రాన్స్‌లోఒకచారిత్రకకార్యక్రమాన్ని కూడా సందర్శించారు. అదే ఇప్పుడు దేశవ్యాప్తంగా కీలకమైన అంశాన్ని చర్చకు పెట్టింది.ఈ జర్నీలో మోడీ ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యు యేల్ మాక్రాన్‌తో కలిసి.. దక్షిణ ఫ్రాన్స్‌లోని అంతర్జాతీయ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్–ఎంఇఖీ ప్రాజెక్టును సందర్శించారు. “ది వే” అని పిలుస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా.. భూమిపైన ‘మినీ సూర్యుణ్ని’ సృష్టిస్తున్నారు. అవును, నిజం. అంతరిక్షంలో భగ భగ మండే సూర్యుడి శక్తి లాంటి అత్యున్నత శక్తిని ఇక్కడ సృష్టిస్తున్నారు. న్యూక్లియర్ ఫ్యూజన్ ప్రక్రియ ద్వారా పారిశ్రామిక స్థాయిలో న్యూక్లియర్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. అందుకే, ఈ ప్రాజెక్ట్‌తో.. భూమిపై మొట్టమొదటి “మినీ సన్” అభివృద్ధి జరుగుతోందనేది ఆసక్తిని రేపుతోంది. ఈ ప్రదేశాన్ని ప్రధాని మోడీ సందర్శించిన తర్వాత ఈ ‘కృత్రిమ మినీ సూర్యుడి’పై మరింత చర్చ జరుగు తోంది.నిజానికి, సూర్యుడు, నక్షత్రాలకు శక్తినిచ్చే న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీని ఉపయోగించడమే ఐటీఈఆర్ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రక్రియ ద్వారా స్థిరమైన, కార్బన్–ఉద్గారరహిత క్లీన్ ఎనర్జీని సృష్టించాలని ఎంతో కాలంగా ప్రపంచ దేశాలు ఆలోచిస్తున్నాయి. కాగా, ఫ్రాన్స్ నేలపై తలపెట్టిన ఈ ప్రపంచ ప్రాజెక్ట్‌లో భారత్ కీలక భాగస్వామిగా ఉంది. ఈ భారీ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చులో 10%వాటా.. అంటే, రూ.17 వేల 500 కోట్లు భారతదేశం ఖర్చుచేస్తోంది.ఇదిమాత్రమే కాదు.. ఈ ప్రత్యేకమైన రియాక్టర్‌లోని అతిపెద్ద భాగమైన రిఫ్రిజిరేటర్‌ను కూడా భారతదేశమే అందిస్తోంది. అంటే, ఈ ప్రాజెక్ట్‌లోని కీలక, ప్రధాన మిషిన్‌పై ‘మేడ్ ఇన్ఇండియా’స్టాంప్ కనిపిస్తుంది.ఈ ఐటీఈఆర్ ప్రస్తుతం ఫ్రాన్స్‌లోని కాడరాచే ప్రాంతంలో నిర్మాణ స్థాయిలో ఉంది. రాబోయే కొన్ని సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ ద్వారా మొదటి ప్లాస్మాను సృష్టించాలనిభావిస్తున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యి, పనిచేయడం ప్రారంభించగానే..ఐటీఈఆర్ దాని ఫ్యూజన్ ప్రతిచర్యను మొదలుపెట్టడానికి, ఎక్కువ ఎనర్జీని ఉత్పత్తి చేసే మొదటి భారీ–స్థాయి ఫ్యూజన్ రియాక్టర్ కావాల్సి ఉంది. ఇక, ప్రపంచంలోనే అతిపెద్ద టోకామాక్ అనే అయస్కాంత ఫ్యూజన్ పరికరాన్ని అసెంబుల్ చేయడంతో సహా, మండుతున్న ప్లాస్మాను సృష్టించి, దాన్ని నియంత్రించి, చివరికి 500 మెగా వాట్ల న్యూక్లియర్ ఫ్యూజన్ శక్తిని ఉత్పత్తి చేసే అయస్కాంత ఫ్యూజన్ పరికరం పని ఇప్పటికే పూర్తయ్యింది.దాదాపు 200 మంది భారతీయ శాస్త్రవేత్తలు, సహచరులు ప్రముఖ పరిశ్రమలఐటీఈఆర్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్నాయి. 1985లోనే ఈ అంతర్జాతీయ ఉమ్మడి ప్రయోగం అనే ఆలోచన మొదలయ్యిందిప్రపంచవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఐటీఈఆర్ ప్రాజెక్ట్ 2034లో శాస్త్రీయ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం కనిపిస్తుంది. అలాగే, 2036లో డ్యూటెరియం ప్లాస్మాలపై, పూర్తి అయస్కాంత శక్తితో పని మొదలౌతుందని అనుకుంటున్నారు. నిజానికి, ఈ ప్రాజెక్ట్ అసలు ప్లాన్‌తో పోలిస్తే ఇది మూడు సంవత్సరాల ఆలస్యం అయ్యింది. అయినప్పటికీ, దీని సంబంధిత ఫ్యూజన్ ఇంధనం డ్యూటెరియం–ట్రిటియంతో ఆపరేషన్ 2039లో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే, భారత్, ఫ్రాన్స్‌లు అధునాతన అణు రియాక్టర్లపై ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక అణు సాంకేతికతపై ఇండో–ఫ్రెంచ్ సహకారానికి పెద్ద ప్రోత్సాహకంగా, ప్రధాని మోడీ తాజా పర్యటనలో సంతకం చేసిన మూడు అణు ఒప్పందాలలో ఇది ఒకటి. ఇందులో భాగంగా.. రెండు దేశాలు సంయుక్తంగా కొత్త తరం అధునాతన అణు రియాక్టర్లను అభివృద్ధి చేయడానికి అంగీకరించాయి. ప్రపంచానికి అపరిమితమైన క్లీన్ ఎనర్జీ సరఫరాను అందించడానికి ఈ ప్రాజెక్ట్ ప్రయత్నిస్తుంది. దీని మొత్తం ఖర్చు దాదాపు 22 బిలియన్ యూరోలకు పైగా ఉంటుంది.

# చిన్నారులపై నేరాలకు పాల్పడితే జీవిత ఖైదు, మరణశిక్ష

**చిన్నారులు,మహిళలు వృద్ధుల భద్రతకు ఇటు పోలీస్ శాఖ, అటు బాలల సంరక్షణ శాఖ కట్టుబడి ఉంది**
**ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం**
**ఫోరెన్సిక్ ఆధారాలతో నేర నిరూపణ అయితే చట్ట పరంగా శిక్ష**






కర్నూలు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర): చిన్నారులు మహిళలు వృద్ధులపై నేరాలకు పాల్పడితే జీవిత ఖైదీ మరణశిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతూ నేరాల నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయబోతుందని బాలల సంరక్షణ కర్నూలు జిల్లా అధికారి టి శారద తెలిపారు. మంగళవారం కర్నూలు నగరంలోని ఎన్ ఆర్ పేట సంకల్ బాగ్ లో భాష్యం పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి టి శారద మాట్లాడుతూ ఆన్ లైన్, ఆఫ్ లైన్ లలో పిల్లలు ఏం చేస్తున్నారో చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, నేరాలు జరిగే ప్రాంతాలలో ప్రత్యేకంగా నిఘుస్తి బృందాలు ఓవైపు పోలీసు శాఖ ఏర్పాటు చేయడం జరుగుతుందని, మరోవైపు బాలల సంరక్షణ అధికారులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సామాజిక నాయకులు చెడుదారులో నడిచే యువతను గమనించాలని, వారిని సమాజాభివృద్ధికి పాటుపడేలా చూడాలని పిలుపునిచ్చారు.నేర స్వభావాలను అరికట్టడంలో సమాజం బాధ్యత తో పాటు ముఖ్య పాత్ర వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ హెయిర్ ప్రొవిషన్ లక్ష్మి, సిడబ్ల్యుసి మాజీ చైర్మన్ లాయర్ చెన్నయ్య, డబ్ల్యు సి మాజీ మెంబర్ మద్దిలేటి, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు శ్వేత రంగమ్మ భాష్యం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 1 నుంచి శ్రీ రాఘవేంద్రుని గురు వైభవోత్సవాలు..

**-2న, 404వ, పట్టాభి షేకం**
**6న, 430వ జన్మదిన వేడుకలు**



మంత్రాలయం, ఫిబ్రవరి,18 (శ్రీచక్ర ) : పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవ మహోత్సవాలు మార్చి 1 (శనివారం) నుంచి వైభవంగా ప్రారంభిస్తున్నట్లు మఠం అధికారులు మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో 1వ, తేదీ నుంచి 6వ,తేదీ (గురువారం) వరకు జరుగు శ్రీ రాఘవేంద్ర స్వామి గురు వైభవోత్సవాలలో భాగంగా, మొదటి రోజు శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారు. రెండవ రోజు శ్రీ రాఘవేంద్రుని 404 పట్టాభిషేక మహోత్సవం పురస్కరించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి స్వర్ణ పాదకులకు, ముత్యాలు, పుష్పాలతో అభిషేకం నిర్వహిస్తారు. 6వ,తేదీ శ్రీ రాఘవేంద్ర స్వామి 430 వ, జన్మదిన వేడుకలు సందర్భంగా స్వామి మూల బృందావనానికి వేయి లీటర్లతో విశేష క్షీరాభి షేకం, పుష్పాభి షేకం అత్యంత వైభవంగా చేస్తారు. శ్రీ రాఘవేంద్ర స్వామి జన్మదిన వేడుకలు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. మహా పుణ్య వేడుకలను తిలకించే ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు వివిధ రాష్ట్రాల నుంచి వివిధ శాఖల అధికారులు, ప్రముఖులు విచ్చేయు చున్నారు. గురు వైభవోత్సవాల సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన ప్రముఖులకు శ్రీ రాఘవేంద్ర స్వామి అనుగ్రహ ప్రశస్తి అవార్డులను ప్రదానం చేస్తారు. ఆరు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మఠం యోగీంద్ర కళామంటపంలో ప్రముఖ విద్వాన్, పండితుల ప్రసంగాలు, వివిధ పుస్తకాల ఆవిష్కరణ, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించు నున్నారు. శ్రీ ప్రహ్లాద రాయలను వివిధ రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించ నున్నారు. ఉత్సవాలను తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు.



# అంతర్జాతీయ సహకార దినోత్సవము 2025లో భాగంగా పిఎసిఎస్ లో కంప్యూటరీ కరణ






భీమవరం ఫిబ్రవరి 18( శ్రీ చక్ర ) అంతర్జాతీయ సహకార దినోత్సవము ? 2025 భాగంగా కలెక్టరు ఆదేశముల అనుసరించి ఫిబ్రవరి నెలలో (ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఇయర్ 2025) ప్రణాళిక లో భాగంగా మంగళవారం సహకార సంఘముల సెమినార్ జిల్లా సహకార బ్యాంకు బ్రాంచి (మెయిన్) భీమవరం నందు నిర్వహించారు. ఈనెల 6వ తేదీన జిల్లా కలెక్టరు జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశము నందు జిల్లా కలెక్టరు భారత ప్రభుత్వము చే అధికారకముగాఅంతర్జాతీయ సహకార దినోత్సవము ? 2025 నిర్వహించాలని తెలిపారని, జిల్లా సహకార అధికారి నాగరాజు తెలిపారు. ఈ సెమినార్ నకు ఎం . నాగరాజు, జిల్లా సహకార అధికారి, తిలక్, సీఈఓ , డీసీసీబీ లిమిటెడ్., ఏలూరు డివిజనల్ సహకార అధికారి, భీమవరం సహకార సంఘముల సీఈఓ లు మొత్తం 150 మంది హాజరయ్యారు.. ఈ సెమినార్ నందు “ పిఎసిఎస్ ల కంప్యూటరీకరణ అంశముపై చర్చించడము జరిగినది.

# కూటమి నేతలతో కుయ్యేరులో బిజెపి శ్రేణులు ప్రచారం...!

**ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ కు మద్దత్తు.**






కాజులూరు, ఫిబ్రవరి 18(శ్రీచక్ర)భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శ్రేణులు ఎన్డీఏ కూటమి ప్రేమతో కలిసి కూటమి ఎమ్మెల్యే తారబత్తులు రాజశేఖర్ మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ మేరకు మంగళవారం రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలో కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యంతో కలిసి, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు .కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ టిడిపి మండల అధ్యక్షులు పేపకాయల బాబ్జి జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న కుయ్యేరు గ్రామంలోఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్స్ డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు .ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్ ని కలిసి బ్యాలెట్ నమూనా ఇచ్చి బ్యాలెట్ నమూనాలో ఒకటవ సీరియల్ నెంబర్ పేరా బత్తుల రాజశేఖర్ కి ఒకటి అంకె వేసి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సత్యం ఓటర్లును కోరారు . కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని తప్పకుండా గెలిపించేలా అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...!

**డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.**





కాజులూరు, ఫిబ్రవరి 18(శ్రీచక్ర) పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని మనందరం కూడా నిరోధించాలని ప్రతి ఒక్కరూ సేతి సంచులు వాడాలని సుందరమైన బీచ్ ను పరిశుభ్రంగా ఉంచాలని అలయన్స్ పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి 30 రోజులు పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ రెగ్యులర్గా జరుగుతుందని తెలియజేశారు . అలయన్స్ క్లబ్ కాకినాడ రెయిన్బో అధ్యక్షులు అల్లై బాల త్రిపుర సుందరి మరియు జోన్ చైర్మన్ లక్ష్మీ నాగేంద్ర సహకారంతో అలయన్స్ గవర్నర్ అల్లై వనం శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి బీచ్ క్లీనింగ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు.సబిత రెడ్డి, సత్య కుమారి, స్వాతి, దీపిక, మణి, ప్రమీల, మాధురి, నవ్య, చిస్వర్షిత, నాగేంద్ర కల్యాణ్, అన్వేష్, దుర్గా ప్రసాద్, రత్నం రాజు, స్వరూప్, కౌషిక్, చక్రి, జాన్ సుందరం, రెయిన్ బో చిల్డ్రన్ హోమ్ చిన్నారులు మోనా, సుజాత, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల సమావేశం



రామచంద్రపురం, ఫిబ్రవరి 18(శ్రీచక్ర)పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల సమావేశం సహాయ సంచాలకులు ఓ. రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి రామచంద్రపురం,కె. గంగవరం,కాజులూరు మండలాల పరిధిలోని ఉద్యోగులతో పాటు, గోపాలమిత్రలంతా హాజరయ్యారు. స్థానిక పశుసంవర్ధక శాఖ ఆసుపత్రి నందు జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగుల పనితీరు, విధి విధానాలపై సహాయ సంచాలకులు ఓ. రామకృష్ణ మాట్లాడారు. ఈ మేరకు ఆయన గెజిటెడ్ అండ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లుకి తమ శాఖ ఉద్యోగులు 50 మంది నుంచి వసూలైన సభ్యత్వ రుసుము 15 వేల రూపాయలు నగదును అందజేశారు. ఈ సమావేశంలో ఏడి రామకృష్ణ మాట్లాడుతూ సంఘ ప్రతిష్టతకు తాను ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. అనంతరం మాధవరపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులంతా ఐక్యంగా ఉన్నప్పుడే తమ సమస్యలను పరిష్కరించు కోగలుగుతారని అన్నారు. తమ శాఖ ఉద్యోగుల ద్వారా నూటికి నూరు శాతం సభ్యత్వాలను నమోదు చేయించిన పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు రామకృష్ణను ఆయన ప్రశంసించారు. మిగిలిన శాఖల ఉద్యోగులంతా వీరిని స్ఫూర్తి గా తీసుకుని ఉద్యోగుల సంఘం సభ్యులుగా చేరాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఉద్యోగులు తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం సంఘ సభ్యత్వాన్ని చెల్లించాలని ఆయన సూచించారు. అలాగే ఉద్యోగులంతా సంఘ బలోపేతానికి పాటుపడాలని ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల నుంచి అధిక శాతం సభ్యత్వాలను చేర్పించడంలో సఫలీకృతమైనందుకు తాలూకా ఉద్యోగుల సంఘం నాయకులు పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణకు దుస్సాలువా తో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఎన్జీవో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిక్కాల సూర్యారావు, కార్యదర్శి కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నైనాల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి మాధవరపు కాశీ విశ్వేశ్వర రావు, ఇంకా గొల్లపల్లి కృష్ణ తదితర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకుని వెళ్తున్నాం

**యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి**





కర్నూలు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర): రాష్ట్రంలో అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకుని వెళు_న్నామని రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పత్తికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆవరణం నందు శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి తిరుణాల సందర్భంగా పత్తికొండ ప్రీమియర్ లీగ్ సౌత్ ఇండియా లెవల్ టి -20 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకొని వెళ్లాలనే ఆలోచనతో అటు పోలవరం ఇటు అమరావతి మౌలిక సదుపాయాలకు సంబంధించిన రోడ్ల మరమ్మతుల పనులు అన్నిటిలోనూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వమన్నారు. యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని మంత్రి పేర్కొన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు గాను పత్తికొండ ఎమ్మెల్యే గారు గత 18 రోజులుగా నిర్వహిస్తున్న పత్తికొండ ప్రీమియర్ లీగ్ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో జరగాల్సిన కార్యక్రమాలను నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం అభినందనీయమని మంత్రి పత్తికొండ ఎమ్మెల్యేను అభినందించారు.. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అభివృద్ధి ఏమి చేయలేదన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అటు సంక్షేమంతో పాటు ఇటు అభివృద్ధి పనులు కూడా పరుగులు పెట్టిస్తున్నామన్నారు. 2014 - 2019 సంవత్సరాల మధ్య కాలంలో క్రీడలకు సంబంధించిన స్టేడియం లను ఏర్పాటు చేసామన్నారు. ఇప్పుడు మరి మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఆదేశాల మేరకు కొన్ని స్టేడియంలు నిర్మిస్తున్నామన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడం వల్ల వారిలో ఉండే ప్రతిభ బయటికి వస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఇంకా పెద్ద స్థాయిలో ఇటువంటి ఆటల కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు చేపడతామన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు మాట్లాడుతూ యువకులలో, విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే విధంగా సౌత్ ఇండియా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందించాల్సిన విషయం అన్నారు.. ఈ అంశాన్ని ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యే స్ఫూర్తిగా తీసుకొని వారి వారి నియోజకవర్గాలలో ఈ విధమైన ఆటల పోటీలు నిర్వహించాలని తద్వారా విద్యార్థులలో, యువకులలో క్రీడా స్ఫూర్తి ప్రోత్సహించిన వాలవుతారన్నారు. వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ మాట్లాడుతూ ఇంత పెద్ద స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పత్తికొండ ఎమ్మెల్యే గారిని అభినందించాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలు క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులు, యువకులు అందరూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారిలో ఉండే ప్రతిభ బయటకు వస్తుందన్నారు. పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. క్రీడలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఫ్రెష్ మైండ్ తో చదువుకోవడానికి లేదంటే ఇతర పనులు చేసుకునేందుకు విద్యార్థులకు క్రీడలు చాలా ఉపయోగపడుతాయన్నారు. తొలుత పత్తికొండ ప్రీమియర్ లీగ్ సౌత్ ఇండియా లెవల్ టి -20 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ (బళ్ళారి ఎ/బ పత్తికొండ) టాస్ వేసి మంత్రి, పత్తికొండ శాసనసభ్యులు ఎస్పీ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మాజీ మంత్రి కె.యి కృష్ణ మూర్తి , జిల్లా నాయకులు తిక్కారెడ్డి, మంత్రాలయం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పరి పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

### కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, ఫిబ్రవరి 18(శ్రీచక్ర): ఆస్పరి పోలీసు స్టేషన్ ను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలకు , విద్యార్థులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా చేయాలని ఆదేశించారు. వివిధ కేసులలో పట్టు బడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు. యు ఐ కేసులు తగ్గించాలన్నారు. రాత్రి గస్తీ బాగా పెంచాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి సిఐ డి.మస్తాన్‌వలి, ఆస్పరిఎస్సై పోలీసు సిబ్బంది ఉన్నారు.

# మిర్చి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి









కల్లూరు. ఫిబ్రవరి 18(శ్రీచక్ర): అనంతరం మీడియాతో మాట్లాడిన కాటసాని రాంభూపాల్ రెడ్డి మా ప్రభుత్వంలో ప్రతి పంట మేము కొనుగోలు చేశాం ఈ ప్రభుత్వం లో రైతులు ఎక్కువగా కష్టాలు పడుతున్నారు. మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ లో క్వింటా 25 వేల రూపాయలు కొనుగోలు చేసాం. సెకండ్ గ్రేడ్ ఉన్న వాటిని 16 వేల రూపాయల కొనుగోలు చేశాం. ఈ కూటమి ప్రభుత్వంలో మంచి టాప్ క్వాలిటీ ఉన్న "మిర్చి" పంటను 13 మరియు 14 వేల రూపాయలకు కొనుగోలు చేస్తున్న పరిస్థితి.. వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసింది. రైతు భరోసా కేంద్రంలో రైతులకు కావాల్సిన మందులు కావాలంటే రైతు భరోసా కేంద్రంలోని సరఫరా చేసేవాళ్లం కానీ ప్రభుత్వం రైతు భరోసా లేదు ఇన్పుట్ సబ్సిడీ పోయింది..చివరికి పండించిన పంట కూడా రైతు అమ్ముకొని స్థితిలో రైతులు ఉన్నారు.. వైసిపి గవర్నమెంట్ లో ఎక్కడైనా రైతులు పంటను అమ్ముకోలేకపోతున్నారు. అటువంటి వాళ్ళు డైరెక్ట్ గా మార్కెట్ తో మాట్లాడి న్యాయం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది అన్నారు. ఎలక్షన్ల ముందర మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారు రైతుల గురించి ఆలోచన లేదు ఈ ప్రభుత్వంలో రైతులు ఎక్కువగా కష్టపడుతున్నారు. ఖర్చులు పెరిగిపోయి పండించిన పంట గిట్టుబాటు ధర లేకపోతే చాలామంది రైతులు అన్యాయం అయిపోతారు. అందుకు ఖచ్చితంగా రైతులకు ఖర్చుతో బట్టి గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ తెలుగుదేశం నాయకులకు వీటిపై పెద్ద ఇంట్రెస్ట్ చూపడం లేదు.. వారు వేరే వాటిపై బిజీ అయిపోయారు. "మిర్చి" పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి అని ఈ కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిని డిమాండ్ చేశారు. అవసరమైతే రైతులతో కలిసి న్యాయం కోసం పోరాటం చేస్తామని నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి కార్పొరేటర్లు, కర్నూలు జిల్లా అనుబంధం విభాగాల అధ్యక్షులు మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ ను తనిఖీ చేసిన ... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



పత్తికొండ, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర): ఈవ్‌టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. ఈ సంధర్భంగా మంగళవారం దేవనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ ను తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల విద్యార్ధులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకువచ్చే విధంగా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజింగ్ బీట్స్ ను కొత్తగా అమలులోకి తీసుకొచ్చామన్నారు. వివిధ కళాశాలలు, పాఠశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తించే విధంగా ఆదేశించామన్నారు. అధే విధంగా ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నామన్నారు. ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి 811 మందిని ఇప్పటివరకు జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లలలో, పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేశారని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ తెలియజేశారు. జిల్లా ఎస్పీతో పాటు దేవనకొండ సిఐ వంశీనాథ్ , పోలీసు సిబ్బంది ఉన్నారు.

# 'నక్షా'తో భూములకు శాశ్వత రక్ష

**ఎమ్మెల్యే గౌరు చరిత, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**
**పైలెట్ ప్రాజెక్టుల్లో కర్నూలు ఎంపిక కావడంపై హర్షం**
**నాలుగు ప్రభుత్వ శాఖల సంయుక్త కార్యక్రమం**
**ప్రభుత్వం వద్ద పక్కా లెక్కలు.. వివాదాలకు, ఆక్రమణలకు స్వస్తి**





కర్నూలు, ఫిబ్రవరి 18 (శ్రీచక్ర): నగరంలో ప్రభుత్వ, ప్రైవేటు భూములకు, కేంద్ర ప్రభుత్వ 'జియోస్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్' (ఎన్ఏకేఎస్ హెచ్ఎ- నక్షా) కార్యక్రమం శాశ్వత రక్షణ ఇస్తుందని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సమన్వయకర్త బి.సి. పరిదా అన్నారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సచివాలయ అడ్మిన్, ప్లానింగ్, వీఆర్వో కార్యదర్శులతో నక్షా కార్యక్రమ ప్రారంభోత్సవ సభను నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత నక్షా కార్యక్రమ లక్ష్యం, అమలు ప్రక్రియ, పనితీరు, ఫలితాలు వంటి వివరాలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా సర్వే ఆఫ్ ఇండియా, డ్రోన్ ఫ్లైయింగ్ ఏజెన్సీ ప్రతినిధులు అవగాహన కల్పించి, అనంతరం నక్షా పోస్టులను ఆవిష్కరించారు. సమావేశ భవనం పైనుండి ఎమ్మెల్యే, కమిషనర్ డ్రోన్ ఫ్లైయింగ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములకు సంబంధించి అనేక సమస్యలు, సుదీర్ఘ కాలంగా అపరిష్కరితంగా ఉన్నాయని, నక్షా కార్యక్రమం దిగ్విజయంగా పూర్తైతే, వాటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ముఖ్యంగా కల్లూరు అర్బన్ ప్రాంతంలో చాలా మంది ప్రజలు తమకు వద్దకు ప్రతిరోజు వచ్చి, విలువైన భూములకు సంబంధించిన ఆక్రమణల గురించి ఫిర్యాదు చేస్తుంటారని, అందుకు పరిష్కారం కష్టతరంగా మారిందన్నారు. న్యాయస్థానాల్లో సైతం పెద్ద ఎత్తున ఈ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, ఈ సర్వే చిన్నపాటి సందుల్లో సైతం జరుగుతుందన్నారు . భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కలిగించే నక్షా పైలెట్ ప్రాజెక్టుల్లో కర్నూలు నగరాన్ని ఎంపిక చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా భూ రికార్డుల డిజిటలీకరణ కార్యక్రమం (డిఐఎల్ఆర్ఎంపి) లో భాగంగా నక్షా కార్యక్రమాన్ని రూపకల్పన చేసిందని, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంతో, భవిష్యత్తులో అటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నక్షా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ భూ సర్వే వలన పౌరులకు సమగ్ర సమాచారం అందుబాటులో ఉంటుందని, తద్వారా భూమి బదలాయింపు సమయంలో సందేహాలు, సమస్యలు లేకుండా జరుగుతాయన్నారు. ఇప్పటివరకు నక్షా లాంటి కార్యక్రమం లేనందున, వివిధ శాఖల్లో, న్యాయస్థానాల్లో కేసులు సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. కొన్ని పనులకు పదేపదే వివిధ శాఖలను సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందని, అప్పుడు సమస్య పరిష్కారంలో చాలా జాప్యం జరుగుతుందన్నారు. డ్రోన్ ఆధునిక టెక్నాలజీ ఉపయోగించుకొని, నక్ష మార్గదర్శకాల ప్రకారం భూముల ఛాయచిత్రాలు, సరిహద్దులు వంటి వివరాలను డిజిటల్ చేయడం జరుగుతుందని, ప్రక్రియలో అభ్యంతరాలు సైతం తీసుకుంటామని చెప్పారు. నక్షా ప్రారంభ దశలో పైలెట్ ప్రాజెక్టుల్లో కర్నూలు ఎంపిక కావడం నగర ప్రజలు హర్షించదగ్గ విషయమని, వివాద రహిత శాశ్వతమైన ల్యాండ్ రికార్డు ఏర్పాటుకు నగర ప్రజలంతా సహకరించాలని కమిషనర్ కోరారు. సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నక్షా కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా దేశవ్యాప్తంగా 152 పట్టణాలను ఎంపిక చేయగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏడు జిల్లాల్లో ఎంపిక చేశారన్నారు. దేశంలో ప్రతి ఇల్లు, ఆస్తిని పక్కాగా సర్వే చేసి, అక్షాంశాలు, రేఖాంశాలతో ఆస్తుల హద్దులను గుర్తించి, వాటి విస్తీర్ణాలను డిజిటల్ పద్ధతిలో నమోదు చేసి, ప్రభుత్వాల వద్ద పక్కా లెక్కలు ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి సర్వే ఆఫ్ ఇండియా, ్ద జియోస్పేషియల్ డేటాతో ఖచ్చితమైన పట్టణ ప్రణాళిక ఉంటుందని, పౌరులకు డిజిటల్ ప్లాట్ఫారమ్‌లలో సులువైన యాక్సెస్ తమ భూములను చూసుకోవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్రాల మధ్య ఖచ్చితమైన ఏకరూప వ్యవస్థ లేదని, భూ యాజమాన్య వివాదాలు, దీర్ఘకాలిక చట్టపరమైన కేసులను పరిష్కరించడానికి నక్షా ఎంతగానో ఉపయోగపడుతుందని, భూ ఆక్రమణలకు ఇక వీలు ఉండదన్నారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, మార్వెల్ జియోస్పేషియల్ (డ్రోన్) ఏజెన్సీ వైస్ చైర్మన్ కె.రవి కుమార్, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ సుబ్బన్న, పట్టణ ప్రణాళిక సిబ్బంది అనంత వెంకటేష్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానాలలో దాతలకు ఎప్పటికైనా గౌరవ పూర్వకమైన అహ్వానం ఉంటుంది :మార్కెట్ ప్రసాద్

నంద్యాల ఫిబ్రవరి 18-దేవస్థానాలలో దాతలకు ఎప్పటికైనా గౌరవ పూర్వకమైన అహ్వానం ఉంటుందని కూరగాయల వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం నాడు నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం యాగంటి క్షేత్రం నందు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించు కొని కార్య నిర్వహణాధికారి చంద్రుడు మరియు చైర్మన్ మహేశ్వర్ రెడ్డి మార్కెట్ ప్రసాద్ ను మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు గౌరవ పూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం మార్కెట్ ప్రసాద్ మాట్లాడుతూ దేవస్థానాలకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా కూరగాయలు వితరణ చేయడం వల్లే పలు దేవస్థానాల అధికారులు నన్ను గుర్తించడం జరిగిందన్నారు. నాకు తగినట్లు గౌరవ పూర్వకమైన అహ్వానాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు నా ఊపిరిఉన్నంత వరకు రాష్ట్రంలో ఏ దేవస్థానం అధికారులైన బ్రహోత్సవాలకు కూరగాయలు కావాలని మెసేజ్ పంపినా సరిపడ కూరగాయలు వితరణ చేస్తానన్నారు. పలు దేవస్థానం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నెల్లూరు పల్లి కొత్తపాలెం కు నేడు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ రాక



కోట ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) : కోట మండలం నెల్లూరు పల్లె కొత్త పాలెం చెరువు లో చేప పిల్లలు వదిలే కార్యక్రమానికి బుధవారం గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ హాజరవుతారని తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి మండలంలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు హాజరు కావాలని తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు జలీల్ అహ్మద్ తెలిపారు.

## పిల్లలు కు పాఠశాలను మార్చవద్దు



కోట ఫిబ్రవరి 18 శ్రీచక్ర)కోట మండలంలోని కోట పంచాయతీ నార్త్ గిరిజన కాలనీ లోని ఎలిమెంటరీ స్కూల్ లో చదువుతున్న పిల్లలను మరొక ప్రాంతంలోకి మార్చవద్దని గిరిజిని కాలనీ ప్రజలు మంగళవారం కోట ఎంపీడీవో ఏకొల్లు.వేణు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నార్త్ గిరిజన కాలనీవాసులు మాట్లాడుతూ తమ పిల్లలు నార్త్ గిరిజన కాలనీలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్ లోనే చదువుకుంటారని తెలుపుతూ తమ పిల్లలు మూడు,నాలుగు,ఐదు తరగతులు చదవడానికి మరొక పాఠశాలకు వెళ్లి చదువుకోలేరని తెలిపారు.ప్రస్తుతం ఉన్న గిరిజన కాలనీలోనే ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపీడీవో ఏకొల్లు.వేణుని కోరారు.అనంతరం స్థానిక ఎంపీడీవో ఏకొల్లు.వేణు ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. నార్త్ గిరిజన కాలనీవాసులతోపాటు ఎంపీటీసీ దారా.సురేష్ ఉన్నారు.

## నాన్ వెజ్ ప్రియులకు కష్టాలు



ఏలూరు, ఫిబ్రవరి 18, తెలుగు రాష్ట్రాలలో ఇప్పుడు కొత్త జబ్బుల భయం పట్టుకుంది. ఓ వైపు గులియన్ బారే సిండ్రోమ్ భయాలు. మరోవైపు బర్డ్ ఫ్లూ వైరస్. అయితే బర్డ్ ఫ్లూ వైరస్ అనేది మనషులకు సోకకపోయినా.. ఈ వైరస్ కారణంగా లక్షల సంఖ్యలో కోళ్లు చనిపోవటం కలకలం రేపుతోంది. దీంతో చికెన్ వైపు చూడటానికి జనం ఆలోచిస్తున్నారు. ఆదివారం వస్తే ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారిస్తున్నారు. దీంతో మటన్, చేపల మార్కెట్ల వద్ద రద్దీ పెరిగింది. దీనికి తోడు డిమాండ్ పెరగటంతో వారు కూడా రేట్లు పెంచారు. అయితే చికెన్ పోతే పోయింది.. చేపలు అయినా తిందామనుకుంటే ఇప్పుడు మరో టెన్షన్ మొదలైంది. బర్డ్ ఫ్లూ వైరస్ సోకి చనిపోయిన కోళ్లను అక్కడక్కడా చేపలకు ఆహారంగా వేస్తున్నారంటూ ప్రచారం జరుగుతోంది.ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే బర్డ్ ఫ్లూ వైరస్ ఉభయ గోదావరి జిల్లాల్లో కనిపించింది. అయితే ఈ జిల్లాల్లోని చేపలకు ఆహారంగా బర్డ్ ఫ్లూ వైరస్‌తో చనిపోయిన కోళ్లను ఆహారంగా వేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లోని చేపల చెరువుల వద్ద కోళ్ల అవశేషాలు కనిపించడం కూడా ఈ ప్రచారాలకు బలం పెంచుతోంది. తూర్పుగోదావరి జిల్లాలోని కొన్ని మండలాల్లో బర్డ్ ఫ్లూ వైరస్‌తో చనిపోయిన కోళ్లను చేపలకు ఆహారంగా వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందుకోసం చనిపోయిన కోళ్లను మగ్గబెట్టి మరీ చేపలకు ఆహారం తయారు చేస్తున్నారని ఇక్కడి జనం చెప్తున్నారు. నిషేధించిన క్యాట్ ఫిష్ ఇతరత్రా చేపల చెరువుల్లో కూడా వీటి వినియోగం పెరిగిందంటున్నారు.అయితే బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి భయాలతో ఇప్పటికే ఇబ్బంది పడుతున్న ప్రజలకు.. ప్రత్యామ్నాయంగా చేపలు కనిపిస్తున్నాయి. మటన్ ధరలు అందుబాటులో లేకపోవటంతో మధ్యతరగతి జనం చేపలవైపే చూస్తున్నారు. అయితే, ప్రస్తుతం ఈ తరహా ప్రచారం జరుగుతూ ఉంటడంతో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు చేపల చెరువు యజమానులు కొనసాగుతున్న ఈ దందాపై మత్స్యశాఖ, వెటర్నరీ అధికారులు దృష్టి సారించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరి ఈ ప్రచారం నిజమేనా.. నిజంగానే బర్డ్ ఫ్లూ వైరస్ కారణంగా చనిపోయిన కోళ్లను చేపలకు ఆహారంగా వేస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది. ప్రభుత్వ అధికారులు ఈ ప్రచారంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### ప్లాస్టిక్ కవర్ల వినియోగం పర్యావరణానికి హాని కోట ప్రభుత్వాసుపత్రి డాక్టర్ రూప





కోట ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని కోట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రూప అన్నారు. స్వచ్ఛంద్రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం డాక్టర్ రూప ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రి ఆవరణంలో పారిశుద్ధ్య పనులను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఉండే పలు చెత్తాచెదారం ప్లాస్టిక్ వస్తువులను తొలగించారు.ఈ సందర్భంగా కోట ప్రభుత్వాసుపత్రి డాక్టర్ రూప మాట్లాడుతూ అదేవిధంగా గాంధీజీ ఆశయల్లో పారిశుధ్య నిర్వహణా అత్యంత కీలకమైన అంశం అన్నారు. తడి,పొడి,చెత్త విషయంలో ప్రతి ఒక్కరు కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు.గ్రామాలన్నీ జీరో వేస్ట్ విధానంలో పరిశుభ్రత పాటించడంలో వ్యక్తిగత బాధ్యత వహించాలన్నారు.ప్రతిఒక్కరు ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అంతేకాకుండా పొడి చెత్త తడి వేరుచేసి ప్లాస్టిక్ డబ్బాల్లో వేయాలని కోరారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోగలిగితే మనమందరం ఆరోగ్యవంతంగా ఉంటామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కోట ప్రభుత్వాసుపత్రి డాక్టర్ రూప,డాక్టర్ డోమ్ ప్రియా రావు,డాక్టర్ రమేష్ చంద్ర,వి. పృథ్వీరాజ్,డాక్టర్ శ్వేత,డాక్టర్ ఆర్షద్, ఆసుపత్రి సిబ్బంది,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# లడ్డూ వ్యవహారం.. ఇద్దరు కీలక నేతలకు నోటీసులు



తిరుమల, ఫిబ్రవరి 18,(శ్రీచక్ర) : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం విచారణలో కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయి. ఇద్దరు టీటీడీ మాజీ ముఖ్యులకు నోటీసులు ఇవ్వాలనే ఆలోచనలో సిట్ ఉన్నట్లు తెలుస్తోంది. నెయ్యి టెండర్ ఖరారు బోలే బాబా డైరీకి సహకరించిన పాలక మండలి సభ్యులెవరు? అప్పటి ఈవో ఎవరు అనేదానిపై డీటేల్స్ సేకరించిందట. కొంతమంది కోసం ఉత్తరాఖండ్‌కు సిట్ సభ్యులు వెళ్లినట్టు సమాచారం. తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న ఆరోపణలపై దర్యాప్తు వేగం పెంచింది సీబీఐ ఆధ్వర్యంలోని సిట్. గతంలో టీటీడీలో కీలకంగా వ్యవహరించిన ఇద్దరికి నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వైసీపీ హయాంలో టీటీడీలో పని చేసిన మాజీ ఈవో, గత పాలకమండలికి చెందిన ఓ వ్యక్తికి నోటీసులు జారీ కాబోతున్నాయట. కల్తీ నెయ్యి ఒప్పందాల్లో వీరిద్దరి పాత్రను సిట్ ప్రాథమికంగా నిర్ధారించుకున్నట్లు తెలుస్తోంది.ఈ వ్యవహారం నుంచి తప్పించుకునే వీలు లేకుండా ముందు జాగ్రత్తగా నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్టు తెలిసింది. టీటీడీ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించిన పాలకమండలి సభ్యుడు, అప్పటి టీటీడీ ముఖ్య అధికారితో అత్యంత సన్నిహితంగా ఉన్నట్లు గుర్తించింది. ఆ వ్యక్తి నెయ్యి సరఫరాకు సంబంధించిన డెయిరీల తరఫున టీటీడీతో ఒప్పందాలు కుదర్చడంలో కీలక పాత్ర పోషించినట్టు సిట్ భావిస్తోంది. ఆ దిశగా వారి ఖాతాలను, జరిగిన లావాదేవీలను పరిశీలన చేస్తోంది.డెయిరీల నిర్వాహకులు-మధ్యవర్తులు-టీటీడీకి చెందిన అధికారుల మధ్య జరిగిన ఫోన్ కాల్ డేటాను సేకరించి విశ్లేషించే పనిలో పడింది సిట్. ఇదిలాఉండగా కేసు దర్యాప్తులో సిట్ అధికారులు ఆసక్తికరమైన విషయాన్ని గుర్తించారట. నెయ్యి నాణ్యం లేదని టీటీడీ ల్యాబ్ రిపోర్టు ఇచ్చినప్పటికీ, పాలకమండలికి చెందిన ఓ కీలక వ్యక్తి జోక్యం చేసుకున్నాడట.ఆ విభాగం నిపుణులతో నెయ్యి నాణ్యత బాగుందంటూ లిఖితపూర్వకంగా స్టేట్‌మెంట్ ఇప్పించాడని తెలుస్తోంది. దాని ఆధారంగా వెనక్కి పంపిన ట్యాంకర్లను తిరిగి రప్పించి నెయ్యి తీసుకున్నట్టు నిర్ధారించారట. అయితే ఆ నెయ్యికి టీటీడీ నుంచీ బిల్లులు బ్యాంకు ద్వారా కాకుండా నగదు రూపంలో చెల్లింపులు చేసినట్టు తెలిసింది.సిట్‌లో ఓ టీమ్ ఉత్తరాఖండ్ వెళ్లింది. భోలేబాబా డెయిరీలో దర్యాప్తు చేస్తోంది. కల్తీ నెయ్యికి సంబంధించి డెయిరీ, కొందరు ఉద్యోగుల ఇళ్లలో సోదాలు చేసింది. వీటి ద్వారా కీలక సమాచారం గుర్తించారని వార్తలు వస్తున్నాయి. ఈ డెయిరీలో పని చేస్తున్న 9 మందిని నిందితులుగా గుర్తించారు. సిట్ విషయం తెలియగానే వారంతా పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. వారు పట్టుబడితే కేసు క్లయిమాక్స్ కు రావడం ఖాయమని అంటున్నారు.ఫిబ్రవరి 9న కల్తీ నెయ్యి కేసులో నలుగురు నిందితులు రాజశేఖరన్, పొమిల్ జైన్, విపిన్ జైన్, వినయ్‌కాంత్ చావడాను సిట్ అరెస్ట్ చేసింది. ఈనెల 14న శుక్రవారం నుంచి ఐదు రోజుల పాటు నిందితులను విచారించేందుకు సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు.

# అరటి తోటలు, నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



నంద్యాల(శ్రీచక్ర) :, ఫిబ్రవరి 18-సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామంలో అరటి తోటలు, పూల తోటల నర్సరీని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పరిశీలించారు. మంగళవారం సిరివెళ్ల మండలం మహాదేవపురం, బోయలకుంట్ల గ్రామాలలోని అరటి తోటలు, పూల, కూరగాయల తోటల నర్సరీని పరిశీలించారు. రైతుల పొలాలను సూపర్ చెక్ చేస్తూ ఏ మొక్కలను పెంచుతున్నారనే వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.బోయలకుంట్ల గ్రామంలో జింక నారాయణ, లక్ష్మి దంపతుల పూల, కూరగాయ తోటల నర్సరీలను పరిశీలిస్తూ మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండడంతో కలెక్టర్ ప్రశంసిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ హెడ్ నర్సస్ తో సమీక్ష సమావేశం గురించి.

కర్నూలు (శ్రీచక్ర) :ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ లో పలు విభాగాలలో ఉండే హెడ్ నర్స్ మరియు వార్డ్ ఇన్చార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించి పేషెంట్లకు అందుతున్న ట్రీట్మెంట్ మరియు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి నర్సింగ్ సేవలు కీలకమని అన్నారు. ఆసుపత్రి పలు విభాగాలలో ఉండే వైద్య పరికరాలు మరియు బాత్రూమ్‌లు శుభ్రంగా ఉండేటట్లు చూసుకునే బాధ్యత నర్సింగ్ హెడ్ సిస్టర్స్ దే అని అన్నారు.అవుట్ సైడ్ ల్యాబ్ ఇన్వెస్టిగేషన్స్ బయటికి పంపకూడ చూసుకోవాలన్నారు మరియు ఓబొ,ఈబొ మరియు పారిశుధ్య ఉద్యోగులు రోగుల నుండి డబ్బు ఎవరైనా అడిగితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని వారికి హెచ్చరించినట్లు తెలిపారు.నర్సింగ్ సేవలను మరింతగా మెరుగుపరచుకోవాల న్నారు రోగికి సంతృప్తికరమైన స్థాయిలో వైద్య సేవలు అందించాలని నర్సింగ్ హెడ్ సిస్టర్స్ కు ఆదేశించారు.ఆసుపత్రిలో పలు విభాగాలలో ఉండే నర్సింగ్ సిబ్బంది ప్రతిరోజు ఆయా విభాగాలలో డాక్టర్స్ తో పాటు రౌండ్స్ లో పాల్గొనాలని నర్సింగ్ సిబ్బందికి ఆదేశించారు.?ఆసుపత్రిలోని పేషంట్లకు మర్యాదపూర్వకంగా పలకరించి వారికి మెరుగైన వైద్య సేవలందించుటలో పాలుపంచుకోవాలని నర్సింగ్ సిబ్బందికి ఆదేశించారు.? ఆసుపత్రిలో పలు విభాగాలలో ఉండే నర్సింగ్ సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.త్వరలో పలు విభాగాలకు అకస్మిక తనిఖీ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమానికి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, డా.వెంకటేశ్వం రావు, అడ్మినిస్ట్రేటం సుబ్రహ్మణ్యం, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి మరియు హెడ్ సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వీరరాఘవరెడ్డికి క్లీన్ సర్టిఫికెట్

కాకినాడ, ఫిబ్రవరి 18(శ్రీచక్ర) :, చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవ రెడ్డి అలియాస్ రామరాజ్యం వీర రాఘవ రెడ్డి గురించి తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చ అయితే జరుగుతోంది.. రామరాజ్య స్థాపనకు అవసరమైతే ప్రాణాలివ్వడం, ప్రాణాలు తీయడం అనే నినాదంతో సైన్యాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పుకుంటున్న వీరరాఘవ రెడ్డి సోషల్ మీడియా వేదికగా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఇంతకీ వీరరాఘవ రెడ్డిది అసలు ఏ ఊరు.. ఆయన స్వస్థలం ఎక్కడ అనే చర్చ జరుగుతోంది. వీరరాఘవ రెడ్డి స్వగ్రామం తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి నియోజకవర్గం కొప్పవరం. ఈ గ్రామంలో వీర రాఘవరెడ్డి గురించి తెలుసుకునేందుకు ఆ గ్రామ ప్రజలతో మాట్లాడి చాలా విషయాలు తెలుసుకుంది. అనపర్తి మండలం కొప్పవరం గ్రామంలో వీరరాఘవ రెడ్డి ఇల్లు ప్రస్తుతం తాళం వేసి ఉంది. ఆయన తల్లిదండ్రులు చిన్న కుమారుడు వద్ద నూజివీడులో ఉంటున్నారని చుట్టుపక్కల వాళ్లు చెప్పారు. వీరరాఘవరెడ్డి చాలా కాలంగా ఆ గ్రామంలో ఉండడం లేదట. గ్రామంలో ఎవ్వరిని కదిపినా వీరాఘవరెడ్డి మంచివాడనే చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వీరరాఘవ రెడ్డి చిన్నతనమంతా కొప్పవరంలోనే గడిపాడు. సుమారు 25 సంవత్సరాల క్రితం గ్రామం నుంచి హైదరబాద్ వెళ్లిపోయారని ఆ గ్రామ సర్పంచ్ బులిమోహన్ రెడ్డి తెలిపారు. వీరరాఘవ రెడ్డి కుటుంబం చాలా పద్ధతైన కుటుంబం అని అంటున్నారు. తండ్రి సత్తిరెడ్డి వ్యవసాయదారుడని, తల్లి తల్లి మహాలక్ష్మి హోమ్‌మేకరని వివరించారు. చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకునిపై దాడి అనేది జరిగిందో లేదో తెలీదని అన్నారు. అంతరించిపోతున్న హిందూ ధర్మాన్ని పరిరక్షించాలన్నట్టు వీరరాఘవ రెడ్డి వీడియోలను బట్టి అర్థమవుతుందన్నారు కొప్పవరంవాసులు. గ్రామంలోకి ఆయన ఎప్పుడూ రాడని, అయితే ఎవ్వరైనా ఎదైనా సమస్యల్లో ఉన్నట్టు తెలిస్తే మాత్రం సాయం చేసేవాడట. రామరాజ్యం వీరరాఘవ రెడ్డికి చట్టాలపై అవగాహన ఎక్కువగా ఉందని ఆ గ్రామ సర్పంచ్ బులిమోహన్ రెడ్డి తెలిపారు. తను చదువుకున్నది పదోతరగతి వరకేనని తెలుసని, అయితే అక్కడికి వెళ్లాక ఎంత చదువుకున్నాడో తెలియదన్నారు. గ్రామంలో వీరరాఘవ రెడ్డి అనుచరులుగా ఉన్నారా అన్న ప్రశ్నకు ఎవ్వరూ తనతో అంతగా టచ్‌లో లేరన్నారు. తనతో కూడా అతను అందుబాటులో ఉండలేదన్నారు. తన పనేదో తను చూసుకోవడం తప్ప ఇంకేమీ తండ్రికి తెలియదని, తల్లి కూడా అంతే అన్నారు. ఇక సోదరుడు అయితే వ్యాపారం చేసుకుంటున్నాడని, తండ్రి ఐటీసీలో కార్మికునిగా రిటైర్ అయ్యాక ఇక్కడ ఉండడం లేదన్నారు. వీరరాఘవ రెడ్డి వ్యక్తిత్వం గురించి ఏం చెబుతారని ప్రశ్నించగా తనకు తెలిసినంత వరకు ఆయన మంచి వ్యక్తి అని సర్పంచ్ బులిమోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## భాకరాపేట పోలీసు స్టేషన్ ముందు మంచు మనోజ్ బైఠాయింపు

తిరుపతి(శ్రీచక్ర) : తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట పోలీస్ స్టేషన్ కు సోమవారం రాత్రి నటుడు మంచు మనోజ్ వెళ్లారు. రాత్రి 11.15 గంటల సమయంలో వచ్చి ఆయన అర్ధరాత్రి వరకు అక్కడే బైఠాయించారు. తాను తన సిబ్బందితో కనుమ రహదారిలోని లేక్ వ్యాలీ రెస్టారెంట్లో బసచేయగా పోలీసులు తమ సిబ్బందిని ఇక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించారని, తాము మంచు మనోజ్తో ఉన్నామని చెప్పగా పోలీసులు స్టేషన్కు పిలిచారన్నారు. తాను స్టేషన్కు వచ్చేసరికి ఎస్సై లేరని విమర్శించారు. ఎక్కడికెళ్లినా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారంటూ అక్కడే బైఠాయించారు. అనంతరం సీఐ ఇమ్రాన్ భాషాతో ఫోన్లో మాట్లాడారు. తాను ఎంబీయూ విద్యార్థుల కోసం పోరాడుతుంటే ఇలా ఇబ్బందులు పెట్టడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ వివాదంలోమోహన్ బాబు చేసిన ఫిర్యాదు ఆధారంగానే అదుపులోకి తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

## రైతు సేవా కేంద్రాల్లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు

ఏలూరు జిల్లా ఫిబ్రవరి 18 (శ్రీచక్ర) : )టీ నర్సాపురం మండలంలోజిల్లా వ్యవసాయాధికారి షేక్ హాబీబ్ భాష టి.నరసాపురం1, ఎపిగుంట మరియు తిరుమలదేవిపేట రైతు సేవ కేంద్రం సిబంది ని రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు వివరాలు పై ఆర్ ఎస్ కె లను సందర్శించారు.నాలుగు రోజుల్లో మండలం లో పి.ఎం కిసాన్ లబ్దిదారులకు రైతు సంఖ్య నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు.రైతులు రైతు సేవ కేంద్రాలకు వెళ్లి నమోదు చేయించుకోవాలని తెలిపారు.వారి వెంట అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ బి.నాగ్ కుమార్ ,మండలవ్యవస్థాధికారి బి.సుమలత మరియు ఆర్ ఎస్ కె సిబంది పాల్గొన్నారని పత్రికా ప్రకటన ద్వారా తెలిపాడు.



## అనాధాశ్రమంలో అగ్ని ప్రమాదం - ఆరుగురికి గాయాలు


గన్నవరంగన్నవరంలోని లిటిల్ లైట్స్ అనాధాశ్రమంలో సోమవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఘటనలో ఆరుగురు విద్యార్థులకు గాయాలు అయ్యాయి. వారిని108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనాధాశ్రమం లో 140 మంది విద్యార్థులు వున్నారు. రాత్రివేళ ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దాంతో విద్యార్దులు భయంతో పరుగులు పెట్టారు. ఆరుగురు విద్యార్థులు ఆశ్రమంలోనే ఉండిపోవడంతో స్థానికులు తలుపులు పగలగొట్టి బయటికి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేసారు.

## హామీల అమలు కోసం క్యాలెండర్

విజయవాడ, ఫిబ్రవరి 18(శ్రీచక్ర) , ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. వరసగా హామీలను అమలు చేయాలని నిర్ణయించింది. వచ్చే నెల నుంచి ఇక సూపర్ సిక్స్ హామీల అమలు నెలకొకటి అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఎన్నికల వేళ హామీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి పెరిగింది. కేవలం రాజధాని నిర్మాణాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, తమ గోడును పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. స్థానిక నేతల వద్ద కూడా ప్రజలు ఇదేరకమైన అభిప్రాయాన్ని వెళ్ల గక్కతుండటంతో ఇక వరసగా హామీలు అమలు చేయాలని నిర్ణయించారు.ముందుగా మార్చి నెల నుంచి అంటే ఉగాది నాటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నారు. దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. అదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో అనుసరించే పద్ధతులను అధ్యయనం చేసి వచ్చిన మంత్రుల కమిటీ కూడా ప్రభుత్వానికి నివేదిక అందించింది. అయితే జిల్లాల వరకే ఉచిత బస్సు ప్రయాణాన్ని పరిమితం చేస్తే పెద్దగా భారం పడదని నివేదికలో పేర్కొనడంతో ఆ దిశగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉగాది రోజు చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నా వారికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి ఈ పథకం మొదలయ్యే అవకాశాలున్నాయి. అయితే లబ్దిదారుల ఎంపిక ఏ విధంగా ఉండాలన్న దానిపై కూడా ఇప్పటికే క్లారిటీకి వచ్చారు. ఆధార్ కార్డుతో పాటు తెలుపు రంగు రేషన్ కార్డు ఉన్న వారికి ఈ పథకం అమలు చేయనున్నారని తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన లబ్దిదారుల జాబితాను తయారు చేసే పనిలో అధికారులు ఉన్నారు. ఎంత మంది ఉన్నా అందరికీ ఇస్తామని చెప్పడంతో అది మరింత భారం కాకుండా కొన్ని నిబంధనలు రూపొందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.. ఈ పథకం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి పార్టీల మ్యానిఫేస్టోలో కూడా పెట్టారు. అయితే కేంద్ర ప్రభుత్వం తరహాలోనే మూడు విడతలుగా నగదును రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. తొలి విడత నిధులను మే నెలలో ఇచ్చేందుకు అవసరమయిన నిధులను సిద్ధంచేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించినట్లు సమాచారం. దీంతో వరసగా మార్చి, ఏప్రిల్ మే నెలల్లో తాము ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతుంది. బడ్జెట్ లో కూడా వీటికి నిధులు కేటాయించే అవకాశాలున్నాయి.

## క్లీన్ ఎనర్జీ హబ్ గా ఆంధ్ర

రాజమండ్రి, ఫిబ్రవరి 18,(శ్రీచక్ర) ఏపీని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే ఇప్పటికే గ్రీన్ పాలసీని తీసుకువచ్చారు. దీంతో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తిని చూపుతున్నాయి. మరోవైపు కాకినాడలో ఏఎం గ్రీన్ ఎనర్జీ సంస్థ.. ఇంటిగ్రేటెడ్ గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ నిర్మాణానికి సంకల్పించింది. కాకినాడలో రూ. 12000 కోట్లతో ఇంటిగ్రేటెడ్ గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నారు. తాజాగా నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. కాకినాడ గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అయితే ఏడాదికి ఒక మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి అవుతుందని అంచనా. మరోవైపు కాకినాడలో ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రైవేట్ లిమిటెడ్ .. గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద దీనికి ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఇప్పటికే జీవో కూడా జారీ చేశారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద ఈ ప్రాజెక్టుకు అనేక ప్రోత్సాహకాలు కూడా ప్రభుత్వం ఇవ్వనుంది. ఎస్‌జీఎస్‌టీ రెవెన్యూలో వంద శాతం రీయింబర్స్‌మెంట్ ఇవ్వనున్నట్లు తెలిసింది. అయితే రాష్ట్రం పరిధిలో జరిపే గ్రీన్ అమ్మోనియా విక్రయాలకు మాత్రమే దీనిని ఐదేళ్ల పాటు అమలు చేయనున్నట్లు తెలిసింది.మరోవైపు క్లీన్ ఎనర్జీ రంగానికి సంబంధించి ఏపీలో పలు ప్రాజెక్టులు నడుస్తున్నాయి. లక్షా 85 వేల కోట్ల పెట్టుబడితో అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ 1,200 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నారు . ఈ హబ్ ద్వారా 57 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలనేది అధికారుల ఆలోచన. మొత్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏపీని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ రంగాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలనే ప్రయత్నాల్లో ఉన్నాయి




# బలప్రదర్శనకు జనసేన...



కాకినాడ, ఫిబ్రవరి 18(శ్రీచక్ర) , : జనసేన ఆవిర్భావ వేడుకలు పిఠాపురంలో జరగనున్నాయి. మార్చి 14న పెద్ద ఎత్తున ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్దమవుతున్నారు. ఈ సంధర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా జనసేన అధినాయకత్వం ప్రణాళిక రూపొందించింది. ఎన్నికల్లో విజయం తర్వాత నిర్వహించనున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇంతకు ఈ సభ బలనిరూపణ కోసమా? వాస్తవంగా ఆవిర్భావ సభనే అంటూ రాజకీయ విశ్లేషకులు పెద్ద స్థాయిలో చర్చ సాగిస్తున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టడంలో జనసేన కీలకంగా వ్యవహరించిందన్నది బహిరంగ రహస్యమే. వెంటీలేటర్ పై ఉన్న టీడీపీకి బీజేపీతో జతచేయించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఊపిరి అందించారని పలువురి అభిప్రాయం. ఇదే మాటను పలుమార్లు టీడీపీ అధినేత చంద్రబాబు కూడా చెప్పకనే చెప్పారు. అయితే కూటమి ఏకంగా 164 సీట్లలో విజయఢంకా మోగించింది. ఆ తర్వాత సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ లు భాద్యతలు చేపట్టారు. ఈ ప్రభుత్వం ఇప్పటికే 8 నెలల పాలనా కాలాన్ని పూర్తి చేసుకుంది.అయితే ప్రభుత్వం వరకు ఓకే గానీ, కూటమిలోని పార్టీలు మాత్రం ఎవరి బలాన్ని వారు పెంచుకొనే పనిలో పడ్డారని చెప్పవచ్చు. ఇటీవల టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించగా, ఊహించని స్థాయిలో కోటికి పైగా సభ్యత్వ నమోదు సాగింది. అలాగే వైసీపీ నుండి వచ్చిన పలువురు నాయకులకు టీడీపీ వెల్ కమ్ చెప్పింది. పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడంలో ఏమాత్రం వెనక్కు తగ్గినా ఊరుకొనే ప్రసక్తే లేదని ఇప్పటికే పలుమార్లు తమ ఎమ్మెల్యేలకు చంద్రబాబు క్లాస్ తీసుకున్నారు. మొత్తం మీద టీడీపీని మరింత బలోపేతం చేసేలా ఓ వైపు చంద్రబాబు, మరోవైపు నారా లోకేష్ తమ రాజకీయ పావులు కదుపుతున్నారు.ఇక కూటమిలో రెండో పార్టీగా రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీ జనసేన. ఇప్పటి వరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వ పాలనా పరమైన అంశాలపై దృష్టి సారించారు. అలాగే జనసేనలో నెంబర్ ? 2 గా గల నాదెండ్ల మనోహర్ కూడా మంత్రి వర్గంలో ఉండడంతో పార్టీ క్యాడర్ కు అంతగా అందుబాటులో లేరని ప్రచారం. మరో జనసేన కీలక నేత, పవన్ సోదరుడు నాగబాబు పార్టీ వ్యవహారాలను చూస్తూ వస్తున్నారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో పార్టీలో చేరికల నేపథ్యంలో నాగబాబు హాజరై, పార్టీలోకి వారిని సాదరంగా స్వాగతించారు. ఈ దశలోనే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మరికొందరు నేతలకు జనసేన కూడా స్వాగతం పలికింది. ఓ వైపు కోటికి పైగా సభ్యత్వ నమోదు పూర్తి చేసుకొని టీడీపీ క్యాడర్ హుషారుగా ఉండగా, ప్రస్తుతం జనసేన బలాన్ని కూడా పెంచుకోవాలన్న లక్ష్యం పార్టీ అగ్ర నాయకత్వంలో కనిపిస్తోంది.ఈ సందర్భంగానే పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో మార్చి 14న పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు పవన్ సిద్దమయ్యారు. ఎన్నికల్లో తమ పార్టీ వందశాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందుకున్న తర్వాత నిర్వహిస్తున్న తొలి పార్టీ సమావేశం ఇది. ఈ భారీ బహిరంగ సభ ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసుకొనేలా పవన్ ప్లాన్ చేసినట్లు టాక్ నడుస్తోంది. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేందుకు ఇప్పటి నుండే ఆయా జిల్లాల పార్టీ నాయకులకు తగు సూచనలు చేసినట్లు సమాచారం.ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసి, మళ్ళీ యావత్ దేశం దృష్టి ఆకర్షించేలా చేయాలన్నది పవన్ అభిమతమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా విస్తృతం చేసి, పార్టీ క్యాడర్ కు ఇప్పటి నుండి అందుబాటులో ఉండాలని పవన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. 2029 ఎన్నికల సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా జనసేనకు ప్రతి గ్రామంలో క్యాడర్ ఉండాలన్నది పవన్ అభిమతమట. మొత్తం మీద పిఠాపురం జనసేన ఆవిర్భావ సభ.. బల నిరూపణ సభ కానుందని రాజకీయ విశ్లేషకుల మధ్య తీవ్రస్థాయిలో చర్చ సాగుతోంది.

# టీడీపీ టార్గెట్ లో మరో ఇద్దరు వైసీపీ నేతలు

విజయవాడ, ఫిబ్రవరి 18(శ్రీచక్ర) , కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఎనిమిది నెలల తర్వాత వైసీపీ కీలక నేతల అరెస్ట్ లు ప్రారంభమయ్యాయి. బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ ను ఒక మర్డర్ కేసులో జైలుకు పంపారు. అదే సమయంలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సయితం నెల్లూరు జైలు లో కొద్ది రోజులు ఉండి తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో తర్వాత గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నానిని అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జోరుగా జరుగుతుంది. కొడాలి నాని ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని అంటున్నారు. తాజాగా మరో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేరు కూడా అదే స్థాయిలో వినపడుతుండటం విశేషం.వెల్లంపల్లి శ్రీనివాస్ జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేసి కూటమి ప్రభుత్వం ఆగ్రహానికి గురయ్యారు. దీంతో పాటు ఆయనపై అనేక కేసులు నమోదు కావడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిసింది. మంత్రిగా ఉన్న సమయంలోనూ, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దుర్గగుడి లో జరిగిన అవినీతిపై అనేక ఆరోపణలున్నాయి. దీనికి సంబంధించిన ఫిర్యాదుల కోసం వెయిట్ చేస్తున్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే వెల్లంపల్లి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసే అవకాశముంది. దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించడంలో ఒక బృందం బిజీగా ఉందని చెబుతున్నారు. వెల్లంపల్లి శ్రీనివాస్ పై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను సిద్ధం చేస్తున్నారు.వెల్లంపల్లి శ్రీనివాస్ అనేక పార్టీలు మారారు. తొలుత ప్రజారాజ్యం పార్టీలో చేరి 2009 లో ఆయన విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి గెలిచారు. అనంతరం కాంగ్రెస్ లో ప్రజారాజ్యం విలీనం చేయడంతో వెల్లంపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ లో చేరిపోయారు. తర్వాత బీజేపీలో చేరారు. అనంతరం వైసీపీలో చేరి 2019 ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత జగన్ కేబినెట్ లో దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన వెల్లంపల్లి శ్రీనివాస్ అధికారంలోకి రాగానే పవన్ కల్యాణ్ ను టార్గెట్ చేశారు. పవన్ కల్యాణ్ పై వ్యక్తిగతంగా విమర్శలకు దిగడంతో జనసైనికుల ఆగ్రహానికి గురయ్యారు. జగన్ ప్రాపకం సంపాదించడం కోసమే వెల్లంపల్లి శ్రీనివాస్ ఈ రకమైన వ్యాఖ్యలు చేశారన్న టాక్ ఉంది.గన్నవరం తర్వాత గుడివాడ.. ఆ తర్వాత విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ను ప్రభుత్వం టార్గెట్ చేస్తుందన్న ప్రచారం ఉంది. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మంత్రి హోదాలో కనకదుర్గ దేవాలయంలో పాల్పడిన అవకతవకలు ఆయనకు ఉచ్చు బిగియనున్నాయి. టిక్కెట్ల విషయంలోనూ, చీరల అమ్మకాల్లోనూ అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో వెల్లంపల్లి శ్రీనివాస్ పై వరసగా కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయని బెజవాడలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. దీనిని ప్రచారంగా మాత్రమే కొట్టిపారేయాల్సిన అవసరం లేదని, త్వరలోనే మరికొందరు నేతలు జైలు పాలు కాక తప్పదన్న టీడీపీ నేతల హెచ్చరికలు ఇందుకు అద్దం పడుతున్నాయి.

# భయపెడుతున్న జీబీఎస్...



గుంటూరు, ఫిబ్రవరి 18(శ్రీచక్ర) , ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లికి చెందిన కమలమ్మ అనే వృద్ధురాలు జీబీఎస్‌తో గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. 13 రోజుల పాటు చికిత్స పొందిన బాధితురాలు.. పరిస్థితి విషమించడంతో కన్నుమూసింది. మరో బాధితురాలు ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు జీబీఎస్ లక్షణాలతో శ్రీకాకుళం జిల్లా గోదాయవలసకు చెందిన యువంత్ అనే బాలుడు.. విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఆ గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి..అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే జీబీఎస్ అంటు వ్యాధి కాదని..ఇన్ఫెక్షన్ల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని సూచిస్తున్నారు.అరుదుగా లక్షమందిలో ఒకరిద్దరికే వచ్చే జీబీఎస్ అనే నరాల సంబంధిత వ్యాధి కేసులు ఏపీలో ఇటీవల ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గుంటూరు ప్రభుత్వాసుపత్రికి ఈ నెల 11న ఒక్కరోజే ఏడు కేసులు వచ్చాయి. వారిలో ఇద్దరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఇదే వ్యాధితో కాకినాడలో ఇటీవల ఇద్దరు చేరారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఈ వ్యాధితో 17 మంది చికిత్స పొందుతున్నారు. రాష్ట్రంలో ఒక్కసారిగా జీబీఎస్ కేసులు పెరగడంతో ప్రభుత్వం అప్రమత్తమయింది. జీబీఎస్ కేసులపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు..ప్రభుత్వ యంత్రాంగం అలర్ట్‌గా ఉండాలని సూచించారు.ఏపీ వ్యాప్తంగా గత ఏడాది 301 జీబీఎస్ కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఇప్పటివరకూ 43 కేసులను గుర్తించినట్టు చెప్పారు..మంత్రి సత్యకుమార్. ప్రస్తుతం 17 మంది బాధితులు చికిత్స పొందుతున్నారని వివరించారు. 85 శాతం మందికి చికిత్స అవసరం లేకుండానే ఈ వ్యాధి తగ్గుతుందని..కేవలం 15 శాతం మందికి మాత్రమే చికిత్స అవసరమవుతుందని చెప్పారు..సత్యకుమార్. ఈ వ్యాధికి అవసరమైన చికిత్స సదుపాయాలతో పాటు వ్యాక్సిన్లు కూడా సరిపడా ఉన్నాయని..ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం ఖర్చు గురించి ఎక్కడా ఆలోచించకుండా.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు తగినన్ని ఇంజెక్షన్లను అందుబాటులో ఉంచుతోందని స్పష్టం చేశారు. కరోనాలో జీబీఎస్ అంటు వ్యాధి కాదని.. జెనెటికల్ కూడా కాదని స్పష్టం చేశారు..ఏపీ హెల్త్ సెక్రటరీ కృష్ణబాబు. వ్యాధికి కచ్చితమైన కారకాలపై ఎలాంటి నిర్ధారణ లేదని..ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జీబీఎస్ ఉందన్నారు. లక్షల్లో ఒకరికి మాత్రమే జీబీఎస్ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని..వచ్చిన వారిలో కూడా 5 నుంచి 7 శాతం మాత్రమే మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ఒక్కసారిగా కాళ్లు చచ్చుబడినట్టు అనిపిస్తే..వెంటనే వైద్యులను సంప్రదించాలి..వ్యాధిని ముందుగా గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని వివరించారు.గులియన్ బారే సిండ్రోమ్ అంటువ్యాధి కాకపోయినా.. అప్రమత్తంగా ఉండాల్సిదే. అయితే గతంలో పెద్దవారిలో మాత్రమే కనిపించే ఈ వ్యాధి.. ఇప్పుడు పిల్లలు, శిశువులకూ సోకడం ఆందోళన కలిగిస్తోంది. నూటికి 95 శాతం మంది వ్యాధిగ్రస్తుల్లో ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా..సకాలంలో చికిత్స అందించకపోతే ప్రమాదం. ఇది ఒకరకంగా పక్షవాతం లాంటిదే. చాలావరకు ఇతరత్రా ఇన్‌ఫెక్షన్లు వచ్చినవారికే మొదలవుతుంది. వ్యాధి తీవ్రమైతే కండరాలు చచ్చుబడతాయి. వ్యాధి లక్షణాల్ని సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే నయం చేయవచ్చు. వేళ్లు, మడమలు, మణికట్టు వంటి చోట్ల సూదులతో పొడుస్తున్నట్లు అనిపించడం.. కాళ్లలో మొదలైన బలహీనత పైకి విస్తరించడం, కాళ్ల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వ్యాధి తీవ్రమైతే శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది అవుతుంది. వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందించాల్సి ఉంటుంది. నర్వ్ కండక్షన్, ఎలక్ట్రోమయోగ్రఫీ, సీఎస్ఎఫ్, ఎంఆర్ఐ వంటి పరీక్షలతో.. వ్యాధిని నిర్ధారిస్తారు. వ్యాధి సోకిన తొలి దశలోనే ఆస్పత్రిలో చేరితే.. 4 వారాల్లో కోలుకునే ఛాన్స్ ఉంటుంది. వ్యాధి ముదిరితే..కోలుకోవడానికి దాదాపు 6 నెలలు పట్టొచ్చు. అత్యధిక శాతం మందిలో ఇన్‌ఫెక్షన్ మొదలైన ఒకట్రెండు వారాల తర్వాతే ఇది బయటపడుతుంది. ఇతర ఇన్‌ఫెక్షన్లు వచ్చినా, కలుషితమైన నీరు, ఆహారం తీసుకున్నా ఈ వ్యాధి సోకే అవకాశాలున్నాయి. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం..కాచి, వడబోసిన నీళ్లను తాగడం..ఉడికించిన ఆహారాన్ని తీసుకోవడం వంటి చర్యలతో వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చు. 20 వేల వరకు ఇంజెక్షన్ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్ ధర రూ. 20 వేల వరకూ ఉంటుందన్న మంత్రి.. జీబీఎస్ రోగులకు రోజుకు ఐదు ఇంజెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అలా ఐదురోజుల పాటు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. మరోవైపు జీబీఎస్ కారణంగా ఏపీలో తొలి మరణం ఆదివారం సంభవించింది. ప్రకాశం జిల్లాకు చెందిన మహిళ జీబీఎస్ వ్యాధితో బాధఫడుతూ గుంటూరు ఆస్పత్రిలో ఆదివారం ప్రాణాలు కోల్పోయింది. అయితే లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదిస్తే కోలుకోవచ్చని వైద్యులు చెప్తున్నారు. కాళ్ల తిమ్మిర్లు, పక్షవాతం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.



# స్పోర్ట్స్ న్యూస్


## టీమిండియాకు షాక్.. తండ్రి మరణంతో 'అతడు' స్వదేశానికి!

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియాకు ఓ ఎదురుదెబ్బ తగిలింది. తండ్రి మరణంతో ఓ టీమిండియా మెంబర్ స్వదేశానికి తిరిగొచ్చాడు. దీంతో పలువురు క్రికెటర్లు, క్రికెట్ అభిమానులు అతడి కటుంబ సభ్యలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. ఇంతకీ ఏం జరిగింది?, జట్టును ఎవరు వీడారంటే?ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఇప్పటికే టీమిండియా దుబాయ్ కు చేరుకున్న సంగతి తెలిసిందే. ప్రాక్టీస్ సెషన్ కూడా ప్రారంభించింది. అయితే తాజాగా భారత జట్టు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ వ్యక్తిగత కారణాలతో దుబాయ్ వీడినట్లు తెలిసింది. మొదట పలు ట్రైనింగ్ సెషన్లలోనూ పాల్గొన్న మోర్నీ మోర్కెల్.. సోమవారం మాత్రం ప్రాక్టీస్ సెషన్‌కు హాజరు కాలేదు. దీంతో అతడు అనివార్య కారణాలతో జట్టును వీడినట్లు వార్తలు వచ్చాయి.కానీ ఆ తర్వాత తన తండ్రి మరణంతో మోర్నీ మోర్కెల్ దుబాయ్ నుంచి స్వదేశానికి పయనమైనట్లు సమాచారం అందింది. అయితే అతడు తిరిగి ఎప్పుడు వస్తాడనే విషయంపై మాత్రం స్పష్టత రాలేదు. ప్రస్తుతం మోర్నీ మోర్కెల్ జట్టుతో లేకపోవడం.. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు లోటేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.డిఫెండింగ్ ఛాంపియన్స్ పాకిస్థాన్ - న్యూజిలాండ్ మధ్య జరిగే మ్యాచ్ తో ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19న ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 20న టీమిండియా.. బంగ్లాదేశ్‌తో తన మొదటి మ్యాచ్ ను ఆడనుంది. భారత్ ఆడే మ్యాచ్ లన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి. మార్చి 9 వరకు ఈ టోర్నీ కొనసాగనుంది.



## భారత్‌ను పాక్ ఓడిస్తోంది.. కానీ ఆ జట్టే అత్యంత బలంగా ఉంది: మాజీ క్రికెటర్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియాను పాకిస్థాన్ ఓడిస్తుందని ఆ జట్టు మాజీ క్రికెటర్ మహ్మద్ యూసఫ్ అన్నాడు. భారత్, పాకిస్థాన్ కంటే న్యూజిలాండ్ టీమ్ చాలా పటిష్టంగా ఉందని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి గురువారం తెరలేవనున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు తలపడుతున్నా.. యావత్ క్రికెట్ ప్రపంచం మాత్రం భారత్-పాక్ పోరు కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఫిబ్రవరి 23(ఆదివారం) ఈ బిగ్ మ్యాచ్ జరగనుంది.టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్.. పాకిస్థాన్‌తో భారత్ సునాయసంగా గెలుస్తుందని అభిప్రాయపడ్డాడు. పాకిస్థాన్ జట్టు బలహీనంగా ఉందని, ఈ హైఓల్టేజ్ మ్యాచ్ ఏకపక్షంగా ముగుస్తుందన్నాడు. భజ్జీ వ్యాఖ్యలను మహమ్మద్ యూసఫ్ ఖండించాడు. పాకిస్థాన్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశాడు. 'టీమిండియాను పాకిస్థాన్ ఓడిస్తోంది. భారత జట్టు కాంబినేషన్ అద్భుతంగా ఉంది. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచే అవకాశాలు పాకిస్థాన్‌కే ఎక్కువగా ఉన్నాయి.ఎందుకంటే వారు తమ మ్యాచ్‌లను సొంతగడ్డపైనే ఆడనున్నారు. అయితే సరైన ప్రణాళికలతో ఆడితేనే పాకిస్థాన్ గెలవగలదు. స్పిన్ బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌పై ఎలా ఆడాలో పాక్ బ్యాటర్లకు తెలుసు. స్పిన్ బౌలర్లను ఎదుర్కొనేటప్పుడు గ్యాప్ షాట్స్ ఆడాలి. సింగిల్స్ తీయడంపై ఎక్కువగా ఫోకస్ పెట్టాలి. న్యూజిలాండ్‌తో ముక్కోణపు సిరీస్‌లో మా జట్టు ప్రదర్శన పేలవంగా ఉంది. స్పిన్ బౌలర్లను ఆడటంలో మా బ్యాటర్లు విఫలమయ్యారు. ఫీల్డింగ్‌లో చాలా తప్పిదాలు చేశారు. బౌలింగ్‌కు తగిన ఫీల్డ్ సెటప్ సరిగ్గా లేదు.ఈ టోర్నీలో పాల్గొనే జట్లలో న్యూజిలాండ్ చాలా బలంగా ఉంది. వారు ఆసియా కండిషన్స్‌కు తగ్గట్లు జట్టును ఎంపిక చేశారు. న్యూజిలాండ్ టీమ్‌లో అద్భుతమైన పేసర్లతో పాటు క్వాలిటీ స్పిన్నర్లు ఉన్నారు. టీమ్ బ్యాటింగ్ లైనప్ కూడా చాలా బలంగా ఉంది. వికెట్ కీపర్ కూడా విధ్వంసకర బ్యాటింగ్ చేస్తున్నాడు. జట్టులోని ఇద్దరు స్పిన్నర్లు బ్యాటింగ్ ఆల్‌రౌండర్లే కావడం ఆ జట్టుకు అదనపు అడ్వాంటేజ్'అని మహమ్మద్ యూసఫ్ చెప్పుకొచ్చాడు.



## 'నువ్వు ఓ 9 సార్లు ఆడావా.. నన్నైతే 17 సార్లు పిలిచారు బాబూ..'

ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియా సిద్ధమైంది. తమ తొలి మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఈనెల 20న దుబాయ్ వేదికగా పోటీ పడనుంది. ఈ సందర్భంగా తమ కొత్త జెర్సీలను ఆవిష్కరించింది బీసీసీఐ. భారత ఆటగాళ్లు మెగా సమరానికి సిద్ధమంటూ తమ కొత్త జెర్సీలు ధరించి ఫోటోషూట్ కు పోజులిచ్చారు.కెప్టెన్ రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, మహమ్మద్ షమి తదితరులు కొత్త జెర్సీలతో సందడి చేశారు. ఈ నేపథ్యంలో ఫొటోషూట్ కు ముందు కెప్టెన్ రోహిత్ శర్మ - రవీంద్ర జడేజా సరదాగా చిట్ చాట్ సెషన్ నిర్వహించారు. ఇద్దరు ఫొటోషూట్ కోసం వెళ్లేముందు కారులో ప్రయాణిస్తూ.. కాసేపు తమ వరల్డ్ కప్ జర్నీని గుర్తుచేసుకున్నారు.'ఇప్పుడు మేం ఫొటోషూట్ కోసం వెళుతున్నాం. ఎంతో ఎక్సైటింగ్ గా ఉంది. ఫొటోస్ మంచిగా వచ్చాయి. ఎక్ దమ్ ఫొటోజెనిక్ గా వచ్చాయి.' అని జడేజా అనగా... ఆ తర్వాత రోహిత్ తాను ఎన్ని ఐసీసీ టోర్నీల్లో ఆడాడో తెలిపాడు. "ఇది నాది 15వది అనుకుంటా. 9 టీ20 వరల్డ్ కప్, 3 వన్డే వరల్డ్ కప్, 2 ఛాంపియన్స్ ట్రోఫీ, ఇంకా 2 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్, ఇక ఇప్పుడు మరో ఛాంపియన్స్ ట్రోఫీ. మొత్తం 15 కాదు.. 17 సార్లు నన్ను ఈ టోర్నీ కోసం ఆహ్వానించారు." అంటూ సరదాగా నవ్వించాడు.ఇంకా జడేజా ఎన్ని సార్లు ఐసీసీ టోర్నీల్లో పాల్గొన్నాడో కూడా తెలిపాడు హిట్ మ్యాన్. 'నువ్వు 9 టీ20 వరల్డ్ కప్ లు ఆడావు కదా' అని అన్నాడు. దానికి జడ్డూ.. తాను 2007, 2012 టీ20 ప్రపంచకప్ ఆడలేదని స్పష్టత ఇచ్చాడు. అనంతరం ఫొటోషూట్ లో టీమిండియా ఆటగాళ్లంతా ఫొటోలకు పోజులిస్తూ.. బ్యాట్లపై తమ ఆటోగ్రఫ్ లను ఇచ్చారు.





## ఛాంపియన్స్ ట్రోఫీ జలక్.. స్వదేశానికి భారత బౌలింగ్ కోచ్



న్యూఢిల్లీ: చాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ జలక్ తగిలింది. టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ .. తన స్వదేశానికి వెళ్లాడు. దుబాయ్ నుంచి అతను .. దక్షిణాఫ్రికాకు పయనం అయ్యాడు. మోర్కల్ తండ్రి కన్నుమూశాడు. దీంతో అంత్యక్రియల్లో పాల్గొనేందుకు అతను స్వదేశానికి వెళ్లినట్లు తెలుస్తోంది. సోమవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు బౌలింగ్ కోచ్ మోర్కల్ హాజరుకాలేదు. మోర్కల్ మళ్లీ ఎప్పుడు జట్టుతో కలుస్తాడన్న క్లారిటీ లేదు. అతను లేకపోవడం వల్ల చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. ఫిబ్రవరి 20వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా తొలి మ్యాచ్ ఆడనున్నది.మూడు వారాలు సాగి చాంపియన్స్ ట్రోఫీ శనివారం నుంచి ప్రారంభంకానున్నది. కరాచీలో పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ఉంటుంది. ట్రోఫీ కోసం మొత్తం 8 జట్లు పోటీపడుతున్నాయి. ఇండియా తన మ్యాచుల్ని దుబాయ్‌లో ఆడనుండగా, మిగితా జట్లు పాక్ వేదికల్లో పోటీపడనున్నాయి. 2017లో చాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్ గెలుచుకున్నది. 8 ఏళ్ల తర్వాత మళ్లీ సీటీ టోర్నీ నిర్వహిస్తున్నారు.

## బీసీసీఐ యూటర్న్.. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం క్రికెటర్లు ఫ్యామిలీని తీసుకెళ్లొచ్చు.. అయితే ఓ కండిషన్..!





ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమ్ ఇండియా ఆటగాళ్లు దుబాయ్ చేరుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అక్కడ ప్రాక్టీస్‌ను కూడా మొదలు పెట్టారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతోపాటు ఆటగాళ్లంతా నెట్స్‌లో చమటోడుస్తున్నారు. ఈ టూర్‌లో ఆటగాళ్లకు బీసీసీఐ పది షరతులు పెట్టిన విషయం తెలిసిందే.ఇటీవల కాలంలో విదేశీ పర్యటనల్లో టీమ్ ఇండియా పేలవ ప్రదర్శన నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. బోర్డు నిర్ణయం ప్రకారం.. ఆటగాళు కనీసం 45 రోజులు, అంతకంటే ఎక్కువ రోజులు విదేశాలకు వెళ్తేనే.. జట్టులోని సభ్యులతో వారి ఫ్యామిలీలు గరిష్టంగా రెండు వారాల పాటు ఉండేందుకు అనుమతి ఉంటుంది. అయితే, దుబాయ్ పర్యటనకు మాత్రం ఫ్యామిలీని అనుమతించలేదని వార్తలు వచ్చాయి.అంతేకాదు వ్యక్తిగత సిబ్బందిని కూడా అనుమతించలేదని తెలిసింది. రోహిత్ సేన దుబాయ్‌లో మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడనుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో, ఫిబ్రవరి 23న పాకిస్థాన్‌తో, మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది. మొత్తం ఈ పర్యటన వ్యవధి మూడు వారాల కంటే కొంచెం ఎక్కువగా ఉండటంతో.. ఆటగాళ్లతో వారి కుటుంబాలను బీసీసీఐ అనుమతించలేదు. బీసీసీఐ నిర్ణయంతో ఇప్పటి వరకూ విదేశీ పర్యటనలకు కుటుంబాలతో సహా వచ్చిన క్రికెటర్లు ఈసారి సింగిల్స్‌గా రావాల్సి వచ్చింది.అయితే, తాజాగా ఈ విషయంలో బీసీఐ యూటర్న్ తీసుకున్నట్లు తెలిసింది. ఆటగాళ్లకు కొంత మినహాయింపు ఇచ్చినట్లు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీలో క్రికెటర్లు కుటుంబ సభ్యులను తీసుకెళ్లేందుకు అనుమతించినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. అయితే, ఓ షరతు పెట్టినట్లు పేర్కొన్నాయి. ట్రోఫీ మొత్తంలో ఏదైనా ఒక మ్యాచ్ కోసం మాత్రమే కుటుంబసభ్యులను అనుమితిస్తారట. ఈ విషయంలో ఆటగాళ్లు చర్చించుకుని బీసీసీఐకి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఆటగాళ్ల అభ్యర్థన మేరకు బీసీసీఐ అందుకు తగిన ఏర్పాటు చేస్తుందని క్రికెట్ వర్గాలు వెల్లడించినట్లు మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.

## ఐపీఎల్ 2025లో రెండు గ్రూప్‌లు.. 14 మ్యాచ్‌ల షెడ్యూల్ ఎలా అంటే..?

ఐపీఎల్ 2025 సీజన్ షెడ్యూల్‌ను బీసీసీఐ గత శనివారం ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం 10 జట్లు మొత్తం 74 మ్యాచ్‌లు ఆడనున్నాయి. అయితే ఇందులో కొన్ని జట్ల మధ్య రెండేసి మ్యాచ్‌లు ఉంటే.. మరికొన్ని జట్ల మధ్య మాత్రం ఒక్కో మ్యాచే ఉంది. ఇది అభిమానులను అయోమయానికి గురి చేస్తోంది. అసలు ఇలా షెడ్యూల్ రూపొందించడానికి గల కారణాన్ని తెలుసుకుందాం.ఐపీఎల్‌ను బీసీసీఐ రౌండ్ రాబిన్ పద్ధతిలో నిర్వహిస్తోంది. గతంలో 8 జట్లు తమ ప్రత్యర్థులతో రెండేసి మ్యాచ్‌లు ఆడేవి. ఇలా ప్రతీ జట్టు లీగ్ దశలో 14 మ్యాచ్‌లు ఆడేది. ఐపీఎల్ 2022 సీజన్‌లో కొత్తగా లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ జెయింట్స్ వచ్చి చేరడంతో టీమ్స్ సంఖ్య 10కి పెరిగింది. రౌండ్ రాబిన్ పద్ధతి ప్రకారం 10 జట్లు తమ ప్రత్యర్థితో రెండు సార్లు ఆడితే... అప్పుడు ఒక్కో జట్టు 18 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఒక్కో మ్యాచ్ ఆడితే 9 మ్యాచ్‌లే అవుతాయి.18 మ్యాచ్‌లు నిర్వహిస్తే టోర్నీని మరింత పొడిగించాల్సి ఉంటుంది. ఆటగాళ్లపై పనిభారం పడుతోంది. 9 మ్యాచ్‌లు ఆడితే టోర్నీ మరింత చిన్నవుతోంది. ఈ క్రమంలోనే బీసీసీఐ 14 మ్యాచ్‌లనే నిర్వహిస్తోంది. ఇందుకోసం 10 జట్లను సీడింగ్ ర్యాంక్స్‌తో రెండు గ్రూప్‌లుగా విభజించింది. ఆయా జట్లు గెలిచిన టైటిళ్ల సంఖ్య, ఫైనల్, ప్లే ఆఫ్స్ చేరిన సంఖ్య ఆధారంగా 1-10 సీడింగ్ ర్యాంక్స్ కేటాయించింది. ఈ ర్యాంకులతో రెండు గ్రూప్స్‌గా విభజించింది.సీఎస్‌కే, ముంబై ఇండియన్స్ ఐదు సార్లు టైటిల్ గెలవగా.. ముంబై కంటే సీఎస్‌కే ఎక్కువ ఫైనల్స్ ఆడింది. దాంతో జట్టు నెంబర్ వన్ సీడింగ్ ర్యాంక్‌తో గ్రూప్-1లో ఉంది. రెండో ర్యాంక్‌తో ముంబై ఇండియన్స్ గ్రూప్-2, మూడు టైటిళ్లు గెలిచిన మూడో ర్యాంక్‌తో కేకేఆర్ గ్రూప్-1లోకి రాగా.. ఒక్క టైటిల్‌తో పాటు మిగతా జట్ల కంటే ఫైనల్స్ ఆడిన సన్‌రైజర్స్ హైదరాబ్ గ్రూప్-2లోకి వెళ్లింది. ఇలా 10 జట్లను ర్యాంకుల ఆధారంగా రెండు గ్రూప్‌లుగా విభజించారు.

| గ్రూప్-1 | గ్రూప్-2 |
|---|---|
| సీఎస్‌కే | ముంబై ఇండియన్స్ |
| కేకేఆర్ | సన్‌రైజర్స్ హైదరాబాద్ |
| రాజస్థాన్ రాయల్స్ | గుజరాత్ టైటాన్స్ |
| ఆర్‌సీబీ | ఢిల్లీ క్యాపిటల్స్ |
| పంజాబ్ కింగ్స్ | లక్నో సూపర్ జెయింట్స్ |

14 మ్యాచ్‌లు ఎలా అంటే..?

అందుకే ఆర్‌సీబీ చీ ముంబై మధ్య ఒకే ఒక్క మ్యాచ్!"ఎఖఒ 2025: అందుకే ఆర్‌సీబీ చీ ముంబై మధ్య ఒకే ఒక్క మ్యాచ్!"ఒకే గ్రూప్స్‌లో ఉన్న జట్ల మధ్య రెండేసి మ్యాచ్‌లు జరగనున్నాయి.

# బంగాళదుంప తింటే బరువు పెరుగుతారా?. . ఎలా తింటే మంచిది?




బంగాళదుంప గురించి చాలా మంది అనేక అపోహలు ఉన్నాయి. దీనిని తింటే బరువు పెరుగుతారా? ఎలా తీసుకోవాలి అనే సందేహాలు ఉన్నాయి. బంగాళదుంపలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండడం వల్ల దీనిని బరువు పెరిగే ఆహారంగా భావించడం సహజమే. అయితే, బంగాళదుంపను సరైన పద్ధతిలో, సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకుంటే ఇది ఆరోగ్యానికి హానికరం కాదు. బంగాళదుంపలోని పోషక విలువలు బంగాళదుంప పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్లు, విటమిన్ అ, పొటాషియం, విటమిన్ ః6, డైట్‌రీ ఫైబర్ వంటి పోషకాలు అందిస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉండడం వల్ల, ఇది శరీరంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. కానీ బంగాళదుంపను పక్షవతంగా మరియు అదనపు ప్రాసెసింగ్ లేకుండా తీసుకుంటే, ఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." బరువు పెరగడంలో బంగాళదుంప పాత్ర బంగాళదుంపలో అధిక కార్బోహైడ్రేట్లు ఉండటం వలన, ఎక్కువగా తీసుకుంటే అదనపు కేలరీలు శరీరంలో చేరి కొవ్వుగా మారే అవకాశం ఉ ంటుంది. దీని వల్ల, అధిక పరిమాణంలో తీసుకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వేయించిన బంగాళదుంపలు (ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్) అధిక నూనెతో తయారవుతాయి, ఇవి ఆరోగ్యానికి హానికరం. తగిన విధంగా ప్రాసెస్ చేయని బంగాళదుంపలు బరువు పెరిగేందుకు కారణం కావచ్చు. బంగాళదుంపను తగిన పద్ధతిలో తినడం వల్ల కలిగే ప్రయోజనాలు సరైన విధానంలో బంగాళదుంపలను ఉడకబెట్టిన పద్ధతిలో తీసుకుంటే, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. తక్కువ పరిమాణంలో కార్బోహైడ్రేట్లను శరీరానికి అందించడంలో ఇది సహాయపడుతుంది. తక్కువ ప్రాసెసింగ్ ఉన్న బంగాళదుంపలు శరీరానికి తగిన శక్తిని ఇస్తాయి, అందువల్ల ఇది శక్తి వనరుగా ఉపయోగపడుతుంది. బరువు పెరగకుండా తినడం ఎలా? తక్కువ పరిమాణంలో తీసుకోవడం: అధిక పరిమాణంలో కాకుండా, తగిన పరిమాణంలోనే బంగాళదుంపలు తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు చేరకుండా ఉంటుంది. వేయించకుండా ఉడికించడం, ఆవిరిలో వేపడం: ఉడకబెట్టిన బంగాళదుంపలు తక్కువ కేలరీలు కలిగి ఉంటాయి. అవి నూనె , ఫ్యాట్‌ను తగ్గిస్తాయి, దీనివల్ల బరువు పెరగకుండా ఉంటుంది. సమతుల్య ఆహారంతో కలిపి తినడం: బంగాళదుంపలను ప్రోటీన్, ఇతర కూరగాయలతో కలిపి తింటే శరీరానికి పూర్తి పోషక విలువలు అందుతాయి. "ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!" బంగాళదుంపను తీసుకోవడంలో జాగ్రత్తలు బంగాళదుంపను అధికంగా వేయించి లేదా జంక్ ఫుడ్ రూపంలో తీసుకోవడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఎక్కువ చక్కెర ఉన్నవారికి ఇది తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిది, ఎందుకంటే ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది. సరైన పద్ధతిలో బంగాళదుంపలను తక్కువ పరిమాణంలో తీసుకుంటే, బరువు పెరిగే సమస్య తలెత్తదు. బంగాళదుంపలను ఆరోగ్యకరంగా తీసుకోవడం వల్ల శక్తిని అందించడంలో సహాయపడుతుంది, బరువు పెరగకుండా శరీరాన్ని సమతుల్యంగా ఉ ంచుతుంది.

# ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!



ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం అనేది ఆరోగ్య పరిరక్షణలో ఒక చక్కని సహజ పద్ధతిగా పరిగణించబడుతోంది. కరివేపాకు అనేది భారతీయ వంటలలో కీలకంగా ఉపయోగించే పత్రి, కానీ దీని ఆరోగ్య ప్రయోజనాలు మరింత విశాలంగా ఉన్నాయి. ఇది విటమిన్ ం, విటమిన్ ః, విటమిన్ అ, విటమిన్ ఇ, మరియు ఐరన్ వంటి పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయి. 1. జీర్ణశక్తిని మెరుగుపరచడం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది మరియు కడుపులో మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, పోష్టికాంశాలను శరీరానికి సులభంగా అందనివ్వడంలో సహాయపడుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." 2. మధుమేహం నియంత్రణ కరివేపాకు మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. ఖాళీ కడుపుతో దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కరివేపాకులో ఉండే యాంటీడయాబెటిక్ గుణాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రోజూ ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే, రక్తంలో గ్లూకోజ్ స్థాయి నిలకడగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. 3. ఐరన్ లోపాన్ని తగ్గించడం కరివేపాకులో పుష్కలంగా ఐరన్ ఉంటుంది, ఇది రక్తహీనత (అనేమియా) సమస్యను తగ్గించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల శరీరంలో ఐరన్ పెరుగుతుంది, తద్వారా రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి మెరుగుపడుతుంది. ముఖ్యంగా మహిళలకు ఇది చాలా ఉపయోగకరం, ఎందుకంటే వారిలో ఐరన్ లోపం ఎక్కువగా ఉంటుంది. 4. శరీరాన్ని డీటాక్స్ చేయడం కరివేపాకు డీటాక్స్ గుణాలు కలిగి ఉంది. ఖాళీ కడుపుతో దీనిని తింటే శరీరం నుండి హానికరమైన టాక్సిన్స్ తొలగిస్తాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది, అలాగే జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. ఇది శరీరాన్ని తేలికగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. "పచ్చిమాంసం ఫ్రిజ్ లో పెట్టి తర్వాత వండుకు తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!" 5. చర్మ సౌందర్యం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ వంటి పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది చర్మంపై ఉన్న ముడతలు, మొటిమలు, ఇతర సమస్యలను తగ్గిస్తుంది. క్రమంగా తినడం వల్ల చర్మం నిగారింపుగా, అందంగా ఉంటుంది. 6. హృదయ ఆరోగ్యం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి, ఇవి హృదయానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకుంటాయి, తద్వారా రక్త ప్రసరణ సరిగా జరుగుతుంది. దీని వల్ల హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకోవడం హృదయ ఆరోగ్యానికి ఉత్తమం. 7. కీళ్ళ నొప్పులు తగ్గడం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల కీళ్ళ నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకుంటే కీళ్ళ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరం. "పచ్చి కొబ్బరి తింటున్నారా? పోషకవిలువలు, ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకోండి! " 8. జుట్టు ఆరోగ్యం కరివేపాకు తినడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే బీటా-కెరోటిన్ , ప్రోటీన్లు జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తాయి, జుట్టు రాలడం తగ్గించి, జుట్టును బలపరుస్తాయి. జుట్టు కాంతివంతంగా ఉండడానికి ఇది సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా ఈ ప్రక్రియను రోజూ పాటించడం వల్ల శరీరం మొత్తం శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

# ఆవలింతలు ఎందుకు వస్తాయో తెలుసా..?



ఆవలింత సాధారణ చర్య, అయితే ఎక్కువగా ఆవలిస్తే ఆలోచించాల్సిన విషయమే. మీరు ఎక్కువగా ఆవలిస్తున్నారా? దానికి కారణాలు ఇక్కడ తెలుసుకోండి, నివారణ మార్గాలను చూడండి. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉండొచ్చు. కొన్ని సాధారణ కారణాలు ఇవే: సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల శరీరానికి అవసరమైన విశ్రాంతి లభించదు. దీంతో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శారీరకంగా లేదా మానసికంగా చాలా అలసిపోవడం కూడా ఆవలింతలకు దారితీస్తుంది. ఏమీ చేయకుండా బోర్‌గా ఉంటే ఆవలింతలు రావచ్చు. "మహిళలు లోదుస్తులు వల్ల లాభనష్టాలు ఇవే..!" గదిలో గాలి సరిగా లేకపోతే లేదా ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం వల్ల ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల ఆవలింతలు వస్తాయి. కొన్ని రకాల మందులు, ముఖ్యంగా నిద్ర మందులు, ఆవలింతలను ప్రేరేపిస్తాయి. స్లీప్ అప్నియా, అలర్జీలు, ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలు కూడా ఆవలింతలకు కారణం కావచ్చు. పార్కిన్సన్స్, మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. ఆందోళన, ఒత్తిడి వంటి భావోద్వేగాలు కూడా ఆవలింతలను ప్రేరేపిస్తాయి. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి? పావుగంటలోనే మూడుసార్ల కంటే ఎక్కువగా ఆవలిస్తే ఆవలింతలతో పాటు వేరే ఆరోగ్య సమస్యలు కూడా ఉంటే ఆవలింతలు నిద్ర, పని లేదా రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తే ఆవలింతలను తగ్గించడానికి చిట్కాలు: సరిగ్గా నిద్రించండి. రోజూ వ్యాయామం చేయండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. తగినంత నీరు తాగండి. ఒత్తిడిని తగ్గించుకోండి. పరిసరాలను చల్లగా ఉంచండి. కాఫీ, టీ వంటి కాఫీన్ ఉన్న పానీయాలను తక్కువగా తాగండి. " నత్తలు తింటే ఏమౌతుందో తెలుసా..?" కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । ముఖ్యమైన విషయం: ఆవలింతలు సాధారణంగా తీవ్రమైన సమస్య కాదు.

# పండ్లు తినడం మంచిదా? జ్యూస్ తాగడం మంచిదా?




పండ్లు తినడం మంచి ఆరోగ్యకరమైన అలవాటుగా పరిగణించబడుతుంది. పండ్లలోని పోషకాలు, విటమిన్లు, ఫైబర్, మరియు యాంటీఆక్సిడెంట్లు శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అయితే, పండ్లు తినడం మరియు వాటి జ్యూస్ తాగడం మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. రెండింటి వల్ల కలిగే ప్రయోజనాలు, లోపాలు గురించి తెలుసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యకరమైన ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఫైబర్ అధికంగా ఉండటం: పండ్లలో సహజసిద్ధంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది మరియు ప్రాసెస్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. ఫైబర్ హృదయ ఆరోగ్యానికి మంచిది , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "సీతాఫలం ఆకులు కన్పిస్తే ఇంట్లో తెచ్చిపెట్టుకోండి.. ఎందుకంటే?" మధుమేహం ఉన్నవారికి మంచిది: పండ్లలోని చక్కెర సహజమైనది కాబట్టి, ఇది నెమ్మదిగా శరీరంలో శోషితమవుతుంది. దీని వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా నియంత్రించబడతాయి, ఇది మధుమేహం ఉన్నవారికి మంచి పరిష్కారం. యాంటీఆక్సిడెంట్లు అధికం: పండ్లలో విటమిన్ అ, విటమిన్ ం, ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి, శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. డీహైడ్రేషన్ నుంచి రక్షించడం: పండ్లు సహజంగా నీటిని కలిగి ఉంటాయి, శరీరాన్ని ఆహ్లాదంగా ఉంచడంలో సహాయపడతాయి. కొన్ని పండ్లలో 80-90% నీటి శాతం ఉండటం వల్ల దాహం తీర్చడంలో, డీహైడ్రేషన్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. "రోజూ ఈ ఒక్క పండు తింటే చాలు రక్తపోటు రమ్మన్నా రాదు!" జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు శరీరానికి తక్షణ శక్తి : జ్యూస్ త్రాగడం ద్వారా శరీరానికి వెంటనే గ్లూకోజ్ అందుతుంది, ఇది తక్షణ శక్తిని అందించడానికి ఉపయోగపడుతుంది. క్రీడాకారులు లేదా శరీర శ్రమ చేసే వారికి ఇది ఒక శక్తి వనరుగా పనిచేస్తుంది. : కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । బీ వెయిట్ మేనేజ్‌మెంట్: కొంతమంది మద్యం, మోటు పదార్థాలను తగ్గించడానికి జ్యూస్ తీసుకోవడం వల్ల శరీరానికి తేలిక ఉంటుంది. పండ్లు తినడానికి సమయం లేకపోతే, జ్యూస్ త్రాగడం వేగంగా శక్తి ఇవ్వవచ్చు. వివిధ పండ్ల మిశ్రమం: పండ్లను మిక్స్ చేసి జ్యూస్ రూపంలో త్రాగడం ద్వారా వేర్వేరు పండ్లలోని పోషకాలను ఒకేసారి తీసుకోవచ్చు. ఈ పండ్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి!!" తేడాలు - లోపాలు ఫైబర్ లోపం: పండ్లను తినేటప్పుడు అందే ఫైబర్, జ్యూస్ తీసుకోవడం ద్వారా అందదు. జ్యూస్ త్రాగేటప్పుడు ఫైబర్ తొలగిపోతుంది, ఇది జీర్ణ ప్రక్రియలో కొంత నెమ్మదింపుగా ఉంటుంది. చక్కెర అధిక శాతం: జ్యూస్ తీసుకోవడం వల్ల పండ్లలోని సహజ చక్కెర నేరుగా శరీరానికి అందుతుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను త్వరగా పెంచుతుంది, ఇది మధుమేహం ఉన్నవారికి, లేదా అధిక బరువు ఉన్నవారికి నష్టం కలిగిస్తుంది. తక్కువ తృప్తి: పండ్లను తిన్నప్పుడు తృప్తి త్వరగా కలుగుతుంది, కానీ జ్యూస్ త్రాగినప్పుడు ఈ తృప్తి ఉండదు. దీనివల్ల ఎక్కువ మోతాదులో జ్యూస్ త్రాగి అదనపు క్యాలరీలు తీసుకునే అవకాశం ఉంటుంది. కృత్రిమ పదార్థాల మిశ్రమం: మార్కెట్లో లభించే పండ్ల రసాల్లో రసాయనాలు, కృత్రిమ చక్కెరలు కలపడం వల్ల అవి ఆరోగ్యానికి మంచి ఎంపిక కాకపోవచ్చు. ఇలాంటి వాటిలో ఆరోగ్యకరమైన పోషకాలు తగ్గిపోతాయి. పండ్లను సహజసిద్ధంగా తినడం చాలా మంచిది, ఎందుకంటే ఫైబర్ సహా ఇతర పోషకాలు పొందవచ్చు. జ్యూస్ త్రాగడం కూడా మంచిదే కానీ, అది ఎక్కువ చక్కెర తీసుకోకూడదని జాగ్రత్తగా చూసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కాపాడుకునేందుకు రోజుకు కొన్ని పండ్లను తినడం ఉత్తమ ఎంపిక.

# రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాస్తే మంచిదేనా?

రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం అనేది చాలా మంది పాటించే సంప్రదాయం. దీని వల్ల జుట్టు ఆరోగ్యానికి కొంత మేలు జరుగుతుందని విశ్వసిస్తారు. అయితే, ఇది ప్రతి ఒక్కరికీ సరిపోదు, ఎందుకంటే జుట్టు రకం, ఆరోగ్య పరిస్థితి, తల చర్మం రకాన్ని బట్టి ఆయిల్ రాయడం మంచిదా లేదా అనేది మారుతుంటుంది. ఇది మంచి ఫలితాలను ఇవ్వాలంటే కొన్ని ముఖ్యమైన విషయాలను గమనించాలి. రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు: జుట్టుకు పోషణ: ఆయిల్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్, ఫ్యాటీ యాసిడ్స్ జుట్టు వేర్లను బలపరుస్తాయి. తల చర్మంలో లోతుగా చేరి పోషణ ఇస్తుంది. ఉదాహరణకు, కొబ్బరి నూనె, ఆముదం నూనె వంటి వాటిలో విటమిన్ ఇ, లౌరిక్ యాసిడ్ వంటి పోషకాలు ఉండడం వల్ల జుట్టు కుదుళ్ళు బలపడతాయి. " బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా..?" జుట్టు పెరుగుదల: తల చర్మానికి తగిన ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, ఇది జుట్టు కుదుళ్ళను ఉత్తేజపరచి జుట్టు పెరుగుదలను సులభతరం చేస్తుంది. చుండ్రు సమస్యల నివారణ: నీలగిరి, టీ ట్రీ ఆయిల్‌లలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు చుండ్రు, తల చర్మ సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రంతా ఈ ఆయిల్ తల చర్మంలో ఉండడం వల్ల ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయి. జుట్టు తేమను నిలుపుకోవడం: రాత్రిపూట ఆయిల్ రాస్తే జుట్టులో తేమ నిలుపుకుంటుంది. పొడిగా ఉన్న చర్మం ఉన్నవారు ఈ పద్ధతిని పాటించడం వల్ల తల చర్మం పొడిబారకుండా ఉంటుంది. "జుట్టు రాలుతుందని చింతించవద్దు.. ఈ సింపుల్ ట్రిక్స్‌తో నివారించుకోండి." జుట్టుకు రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే సమస్యలు: అతి తేలికపాటి తల చర్మం: కొంతమందికి చర్మం ఎక్కువ సెన్సిటివ్‌గా ఉండడం వల్ల రాత్రంతా ఆయిల్ పెట్టుకుని ఉండటం వల్ల పొల్లు, మొటిమలు వస్తాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ రాయడం అంత మంచిది



కాదు. జుట్టు రేచేతనంతో సమస్య: కొంతమంది వ్యక్తులు నిద్రలో తరచూ పక్కన తిరుగుతారు. ఇది ఉండే తల చర్మం లేదా బెడ్డు మీద జుట్టు రేచేయడం జరిగి, తల చర్మానికి ఇబ్బంది కలిగించే అవకాశముంది. తల చర్మం తక్కువ శుభ్రంగా ఉ ండడం: కొన్ని రకాల తల చర్మం సాధారణంగా తేమ ఎక్కువగా ఉంచుతుంది. దీనికి ఆయిల్ రాస్తే పొటాషియం, పొల్లు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. "జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే ఆయుర్వేద మూలికలు ఇవే!.. ఇంట్లోనే ఇలా ట్రై చేయండి" ఆయిల్ రాయడంలో పాటించాల్సిన జాగ్రత్తలు: తగిన నూనెను ఎంపిక చేసుకోండి: మీ తల చర్మం రకం, జుట్టు అవసరాలు చూసుకుని ఆయిల్ ఎంచుకోవడం మంచిది. కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె వంటి నూనెలు ఎక్కువ మందికి ఉపయోగపడతాయి. పరిమిత మోతాదులో రాయడం: ఎక్కువ మోతాదులో కాకుండా తగిన పరిమాణంలో మాత్రమే ఆయిల్ రాయడం మంచిది. ఎక్కువ ఆయిల్ రాస్తే తల చర్మం, జుట్టు బరువుగా అనిపిస్తుంది. అదే రోజున కడగడం: రాత్రి ఆయిల్ రాసుకున్న తర్వాత మరుసటి రోజు తేలికగా ఒక స్నానం చేసి, ఆరిపోవటానికి వీలుగా శుభ్రం చేసుకోవాలి. మరుసటి రోజున స్నానం చేయకపోతే తల చర్మంలో మురికి పేరుకునే ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం, మంచి తల చర్మం కలిగినవారికి, జుట్టు పొడిగా ఉ ండే వారికి మంచి పరిష్కారంగా ఉంటుంది. అయితే, ప్రతి ఒక్కరికి రాత్రిపూట ఆయిల్ రాయడం అనేది అనువైనది కాదని గుర్తుంచుకోవాలి




# పవన్ తో మరో సమస్య.. వీరమల్లు మళ్లీ అనుమానమే?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా క్రిష్/జ్యోతిక్రిష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న హరి హర వీరమల్లు సినిమాపై ఫ్యాన్స్ లో అయితే అంచనాలు గట్టిగానే ఉన్నాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం మొదట ఏడాది క్రితమే విడుదల కావాల్సి ఉండగా, అనేక కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు మార్చి 28 అని విడుదల తేదీను చిత్రయూనిట్ ఖరారు చేసినా, తాజా పరిస్థితులు చూస్తే మరోసారి ఈ సినిమా వాయిదా పడే ఛాన్స్ ఉండదని పరిశ్రమ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రీ-రికార్డింగ్‌తో సహా మొత్తం ప్రీ ప్రొడక్షన్ పనులు సెట్ అయ్యాయి. అయితే, సినిమా మొత్తం రెడీ అయినా ఒక కీలక సన్నివేశం చిత్రీకరించాల్సి ఉంది. ఈ సీన్ సినిమా మొత్తానికి కీలకమన్న విషయం బలంగా వినిపిస్తోంది. ఈ సన్నివేశం లేకుండా సినిమా పూర్తి అవ్వదని చిత్రబృందం స్పష్టంగా తెలిపింది. కానీ, దీనికోసం పవన్ కళ్యాణ్ డేట్లు ఇప్పట్లో దొరకేలా కనిపించట్లేదు. ఆయన ప్రస్తుతం పూర్తిగా రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. ఈనెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ తరపున కీలకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో రాజకీయ విధుల కోసం పూర్తిగా సమయం కేటాయించాల్సి ఉంటుంది. అసెంబ్లీ సమావేశాలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉండటంతో, సినిమాకు పవన్ ఏ స్థాయిలో సమయం కేటాయిస్తారనే దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముందుగా మార్చి రెండో వారం వరకు షూటింగ్‌కి డేట్స్ ఇస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు సమాచారం. కానీ, రాజకీయ పరిస్థితుల కారణంగా ఆ షెడ్యూల్‌లో మార్పులు రావచ్చు. ఒకవేళ ఆయన అప్పటికే చెప్పినట్లుగా డేట్స్ ఇచ్చినా, అనుకున్న టైంలో షూటింగ్ పూర్తి అవుతుందా అనేది ప్రశ్నగా మారింది. పవన్ షెడ్యూల్ లేట్ అయితే సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. చిత్ర యూనిట్ మాత్రం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ, పవన్ సినిమాకు అంత సమయం కేటాయించలేకపోతే, సినిమాను మరోసారి వెనక్కి జరపాల్సి రావొచ్చని ఫిల్మ్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా మళ్లీ వాయిదా పడితే అభిమానుల్లో నిరాశ పెరుగుతుందని మేకర్స్ కూడా బాగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి, హరి హర వీరమల్లు విడుదల గడువు దగ్గర పడుతున్నప్పటికీ, పవన్ కళ్యాణ్ డేట్స్ సమస్య సినిమా షెడ్యూల్‌పై ప్రభావం చూపిస్తోంది. పవన్ రాజకీయ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుంటూ, ఆయన ఎప్పుడు షూటింగ్‌కి వస్తారనే విషయాన్ని అనుసరించి సినిమా ఫైనల్ షెడ్యూల్ ప్లాన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ్చ 28న విడుదల సాధ్యమా? లేక మరోసారి వాయి దా పడతుందా? అనేది త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.




# వాళ్ల సినిమాలకు లాజిక్ అవసరం లేదంటున్న కరణ్ జోహార్



బాహుబలి దర్శకత్వంలో వచ్చిన రెండు పార్టులను హిందీలో రిలీజ్ చేసి కరణ్ జోహార్ ఎంతో లాభం పొందాడు. అప్పట్నుంచి వారిద్దరి మధ్య మంచి అనుబంధముంది. గతంలో రాజమౌళిని ఓ సారి మొఘల్ ఎ అజామ్ తీసిన లెజెండరీ దర్శకుడు ఆసిఫ్ తో పోల్చి, ఈ జెనరేషన్ లో రాజమౌళిని మించిన డైరెక్టర్ లేడని కరణ్ జోహార్ తేల్చి చెప్పాడు. రాజమౌళి లాంటి గొప్ప మేధావితో కలిసి వర్క్ చేసినందుకు ఎంతో గర్వంగా ఉందని, కచ్చితంగా ఈ తరంలో రాజమౌళినే బెస్ట్ డైరెక్టర్ అని, ఆయన్ని మ్యాన్ ఆఫ్ ది డికేడ్ అని ప్రశంసించాడు కరణ్. అయితే ఇప్పుడు మరోసారి రాజమౌళి గురించి కరణ్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. గొప్ప సినిమాలకు లాజిక్ తో పన్లేదని, అలాంటి సినిమాలు రాజమౌళి తీశాడని కరణ్ చెప్పాడు. డైరెక్టర్ తన సినిమాను నమ్మి నమ్మకంగా ఉంటే సినిమా కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందని.. రాజమౌళి, సందీప్ రెడ్డి వంగా, అనిల్ శర్మ అలాంటి సినిమాలు తీశారని కరణ్ జోహార్ తెలిపాడు. గొప్ప డైరెక్టర్ సినిమాల విషయాల్లో లాజిక్ కంటే నమ్మకమే ఎక్కువగా వర్కవుట్ అవుతుందని కరణ్ ఈ సందర్భంగా చెప్పాడు. రాజమౌళి సినిమాలను గమనిస్తే ఆయన సినిమాల్లో లాజిక్ గురించి ఆడియన్స్ ఎప్పుడూ ఆలోచించరని, కనీసం మాట్లాడుకోరని, ఆయనకు తన కథపై ఎంతో నమ్మకముంటుందని, అందుకే ఎలాంటి సీన్ ను అయినా ఆడియన్స్ కు నమ్మకం కలిగేలా తీయగలడని కరణ్ తెలిపాడు. ఆర్ఆర్ఆర్, యానిమల్, గదర్ లాంటి సినిమాలకు కూడా ఇదే వర్తించిందని చెప్పాడు కరణ్. ఆ సినిమాలు హిట్ అవడానికి కంటెంట్ తో పాటూ ఆడియన్స్ కు డైరెక్టర్లపై ఉన్న నమ్మకం, డైరెక్టర్లకు కథపై ఉన్న నమ్మకం కూడా కారణాలని కరణ్ జోహార్ అభిప్రాయపడ్డాడు. సినిమాను ఎంటర్టైన్మెంట్ కోసం మాత్రమే చూడాలని లాజిక్స్ గురించి ఆలోచించడం వల్ల ఎలాంటి ఉపయోగముండదని కరణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరవుతున్నాయి.

# సలార్ రికార్డ్ బ్రేకింగ్.. 366 రోజులు ట్రెండింగ్ ‘



‘సలార్- పార్ట్ 1‘ అద్భుతమైన విజయం తర్వాత ‘సలార్ పార్ట్ 2: శౌర్యంగ పర్వం‘ రాక కోసం అభిమానులు ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తున్న సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీలో రెండవ భాగం 2026 లో వెండితెరపైకి వచ్చే అవకాశం ఉంది. ఈ భారీ యాక్షన్ చిత్రం కోసం హోంబలే బ్యానర్ అత్యంత భారీ బడ్జెట్ ని వెచ్చించనుందని టాక్ వినిపిస్తోంది. సలార్, కల్కి 2898 ఏడి సంచలన విజయాలతో ఫుల్ జోష్ మీద ఉన్న ప్రభాస్ ప్రస్తుతం వరుసగా రెండు చిత్రాల్లో నటిస్తున్నాడు. ఆ రెండూ రిలీజయ్యే క్రమంలోనే అతడు సలార్ 2 పైనా ఫోకస్ చేయనున్నాడు. ఇలాంటి సమయంలో సలార్ బృందానికి, ప్రభాస్ అభిమానులకు గుడ్ న్యూస్ అందింది. సలార్ బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించడంలోనే కాదు, ఈ సినిమా అద్భుతమైన థియేటర్ రన్ తర్వాత ాములోను 366 రోజుల నిరంతరం ట్రెండింగ్ ద్వారా ప్రత్యేకమైన ముద్ర వేసింది. జియో హాట్‌స్టార్ లో సలార్: సీజ్ ఫైర్ ఆదరణకు ఫిదా అయిన ప్రభాస్ దీనిపై స్పంతిస్తూ.. “త్వరలో ఖాన్సార్‌లో అడుగు పెట్టడానికి వేచి ఉండలేను“ అని ఆనందం వ్యక్తం చేశారు. మునుపెన్నడూ లేని విధంగా పాలన... చసలార్ జియో హాట్ స్టార్ లో ట్రెండింగ్‌లో ఉంది.. సంవత్సర కాలంగా ఆధిపత్యం చెలాయిస్తోంది అని హోంబలే సంస్థ సోషల్ మీడియాల్లో ఆనందం వ్యక్తం చేసింది. సలార్ హిందీ వెర్షన్ సైతం 3కోట్ల (30 మిలియన్ల) వీక్షణలతో సంచలనం సృష్టించింది. ఈ

# మనీ హీస్ట్ రేంజ్ లో సూర్య .. మరో హీరో కూడా?

సౌత్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకమైన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న కోలీవుడ్ స్టార్ సూర్య, చాలా కాలం తరువాత తెలుగు దర్శకుడితో కలిసి వర్క్ చేయబోతున్నాడు. గతంలో రామ్ గోపాల్ వర్మ రక్తచరిత్ర లో కనిపించిన సూర్య మళ్ళీ ఇన్నాళ్ళకు డైరెక్ట్ తెలుగు సినిమా చేయబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే తెలుగులో పలు డబ్బింగ్ సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న ఈ నటుడు, ఇక స్ట్రైట్ తెలుగు మూవీ కోసం సిద్ధమవుతున్నారని టాలీవుడ్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం వెంకీ అట్లూరి దర్శకత్వం వహించనున్నారని, దీనిని సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించనుందని సమాచారం. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయినట్లు తెలుస్తుండగా, ఇది దొంగతనంపై ఆధారపడిన యాక్షన్ థ్రిల్లర్ కథాంశమని టాక్. కొంతమంది దీనిని మనీ హీస్ట్ వెబ్‌సిరీస్ తరహాలో ఉంటుందని అభివర్ణిస్తున్నారు. అయితే, ఈ కథ కేవలం బ్యాంక్ రాబరీకి మాత్రమే పరిమితం కాకుండా, ఆసక్తికరమైన అనేక ట్విస్ట్‌లు, భారీ యాక్షన్ ఎలిమెంట్స్ కలిగి ఉంటుందని టాక్ వినిపిస్తోంది. సూర్యకు తగిన విధంగా వెంకీ అట్లూరి స్క్రిప్ట్‌ను మలచారని, ఇది ఆయన కెరీర్‌లో మరో బిగ్ మూవీగా నిలిచే అవకాశం ఉందని అంటున్నారు. ఈ సినిమా మల్టీస్టారర్ కానున్నట్లు మరో ఆసక్తికరమైన వార్త బయటకొచ్చింది. ఇప్పటికే వెంకీ అట్లూరి ధనుష్, దుల్కర్ సల్మాన్ వంటి స్టార్ హీరోలతో పనిచేశారు. ఇప్పుడు వారిలో ఎవరో ఒకరు ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు నిర్మాత నాగవంశీ మాత్రం తెలుగు నటుడిని కూడా ఈ చిత్రంలో భాగం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఇది నిజమైతే, తెలుగు ప్రేక్షకులకు ఈ మల్టీస్టారర్ మరింత ఆసక్తికరంగా మారనుంది. ఇదే సమయంలో, చందూ మొండేటి కూడా సూర్య కోసం ఓ భారీ ప్రాజెక్ట్ సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల తండేల్ సినిమాతో మరో హిట్ అందుకున్న ఈ దర్శకుడు, ఇప్పుడు సూర్య కోసం ఓ హిస్టారికల్ సబ్జెక్ట్ రెడీ చేసినట్లు సమాచారం. ంఈ ప్రాజెక్ట్‌కు గీతా ఆర్ట్స్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించనున్నారని టాలీవుడ్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఒకవేళ ఇది ఓకే అయితే, సూర్య తెలుగులో రెండు సినిమాలతో వరుసగా ప్రేక్షకులను అలరించబోతున్నాడని చెప్పొచ్చు. అయితే వెంకీ అట్లూరి సినిమా ముందు సెట్స్ పైకి వెళ్లనుందా? లేక చందూ మొండేటి ప్రాజెక్ట్ ముందు స్టార్ట్ అవుతుందా? అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. అలాగే, మల్టీస్టారర్ కాన్సెప్ట్ ఎంత వరకు ముందుకు వెళ్తుందనేది చూడాలి. త్వరలోనే అధికారిక ప్రకటన రావచ్చని సమాచారం.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**